పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
# మీడియా టుడే
మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 155 శుక్రవారం 20-3-2026 పేజీలు 12 వెల 5/-

# సినీ హబ్‌గా హైదరాబాద్!

**భారతీయ సినిమా అంటేనే తెలుగు సినిమా**

**సినీ పరిశ్రమకు ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు, కృష్ణలు.. నాలుగు మినార్‌లు!**

**ప్రభాకర్‌రెడ్డి 'కార్మిక బంధు'గా నిలిచారు**

**ఐటీ, ఫార్మా మాదిరిగా సినీ పరిశ్రమనూ గుర్తించాం**

**అందుకే నిలిచిపోయిన నంది అవార్డులను గద్దర్ పేరుతో పునరుద్ధరించాం**

**కథతో హైదరాబాద్‌కు వచ్చి రీల్‌తో వెళ్లొచ్చు**

**సినిమా అంటే రెండువైపులా పదునున్న ఆయుధం**

**దాన్ని సమాజహితానికే ఉపయోగించండి**

**డ్రగ్స్‌పై పోరులో సహకరించండి**

**తెలంగాణ కంటే సురక్షిత ప్రాంతం మరొకటి లేదు**

**గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్**



**హైదరాబాద్, మార్చి 19 మీడియా టుడే**
"భారతీయ సినిమా అంటేనే తెలుగు సినిమా అని, దానికి అసలైన వేదిక హైదరాబాద్" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ అంటే కేవలం ఐటీ, ఫార్మా పరిశ్రమలకు, హైదరాబాద్ బిర్యానీకి మాత్రమే గుర్తింపు కాదని.. జాతీయ స్థాయిలో సినీ పరిశ్రమకు వేదికగా రాణించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులు-2025 ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చెన్నైలో ఉన్న సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి రావడానికి ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు, కృష్ణ కలిసి చార్మినార్‌కు ఉన్న 4 మినార్‌ల లాగా కృషి చేశారని చెప్పారు. సినీ కార్మికుల కోసం నటుడు ప్రభాకర్‌రెడ్డి తన సొంత స్థలాన్ని దానం చేసి, కార్మిక బంధుగా నిలిచారని కొనియాడారు. సినీ పరిశ్రమకు ఏ సమస్య వచ్చినా పెద్దన్నగా నిలబడి, సమస్యలను పరిష్కరించి శాశ్వతంగా సినీ పరిశ్రమ హైదరాబాద్‌లో నిలదొక్కుకోవడానికి, గుర్తింపు తేవడానికి పెద్దలంతా కృషి చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ హబ్‌గా మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. కాగా, ఐటీ, ఫార్మా పరిశ్రమల మాదిరిగానే సినీ పరిశ్రమను కూడా గుర్తించామని.. అందుకే ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ పేరుతో తిరిగి ప్రవేశపెట్టామని రేవంత్ చెప్పారు. కొత్త ప్రతిభను గుర్తించడం, ప్రోత్సహించడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా తాన బాధ్యత అని పేర్కొన్నారు. జపాన్, కొరియా సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయంటే అది అక్కడి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు, విధానాల వల్లేనని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో నలుపు-తెలుపుతో మొదలైన సినీ ప్రస్థానం నేడు డాల్బీ థియేటర్లను ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగిందని చెప్పారు. నెట్‌ఫ్లిక్స్ తమ స్టూడియోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చిందంటే హాలీవుడ్ కూడా వచ్చినట్లేనని పునరుద్ఘాటించారు. ఎవరైనా సినిమా నిర్మించాలనుకునే వారు కథతో వచ్చి రీల్స్‌తో వెళ్లేలా హైదరాబాద్‌లో అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సినీ రంగానికి ఉపయోగపడే పరిశ్రమలను ఏకగవాక్ష విధానం ద్వారా తమ ప్రభుత్వం అనుమతులిస్తోందన్నారు.

**గద్దర్ అంటేనే ఒక చైతన్యం..**
"గద్దర్ అంటే ఒక చైతన్యం, ఒక స్ఫూర్తి. తన పాటతో వేలాది మందిలో చైతన్యం తీసుకొచ్చిన ఆయన పేరుతో ఈ అవార్డులు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది" అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. సినిమా అనేది ప్రభావవంతమైన, శక్తిమంతమైన ఆయుధమని అన్నారు. అలాగే సినిమా అనేది రెండువైపులా పదును ఉన్న కత్తిలాంటిదని, దీన్ని సమాజాన్ని చైతన్యపరిచేందుకు ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని సూచించారు. గద్దర్ స్ఫూర్తితో సామాజిక రుగ్మతలను, సమస్యలను రూపుమాపేందుకు సినిమాల ద్వారా సందేశం అందించాలని కోరారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలను మన సైన్యం ఆపరేషన్ సిందూర్‌తో అణచివేసిందని.. ఆ సమయంలోనే తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించామని గుర్తుచేశారు. ఏ ప్రాంతంలో ఏం జరిగినా తెలంగాణలో మాత్రం కార్యక్రమాలు సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణను మించిన సురక్షితమైన ప్రాంతం మరొకటి ఉండదని చెప్పారు. అందుకే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు ఇస్తున్నామన్నారు.

# ఆగని వాన.. తీరని కష్టం

**వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు**

**రాలిపోయిన మామిడి పిందెలు, నిమ్మకాయలు**

**నేలవాలిన వరి, అరటి, మినుము, మొక్కజొన్న**

**ఇతర పంటలకూ వాటిల్లిన నష్టం**

**అల్లూరి జిల్లా చింతపల్లిలో వడగళ్ల వాన**

**మరో 3 రోజులు వర్షాలు?**



**హైదరాబాద్, మార్చి 19 మీడియా టుడే**
వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది.

# నేడే కొత్త పద్దు..

**అసెంబ్లీలో 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

**3.35 లక్షల కోట్లకు పైగా పద్దు ఉండే చాన్స్**

**ప్రస్తుత బడ్జెట్ కంటే 10 శాతం పెరుగుదల!**



**హైదరాబాద్, మార్చి 19 మీడియా టుడే**
రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉంచనుంది. మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలను ప్రతిబింబించేలా ఈసారి బడ్జెట్‌కు రూపకల్పన చేసినట్లు ప్రభుత్వం వర్గాలు తెలిపాయి. ఈసారి బడ్జెట్ రూ.3.35 లక్షల కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూ.3,04,965 కోట్లు కాగా... దీనికి మరో 10 శాతం మేర పెంచి బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిసింది. ఈ బడ్జెట్‌ను ఆమోదించడానికి రాష్ట్ర క్యాబినెట్ శుక్రవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమవుతుంది. రేవతి నక్షత్రం, అభిజిత్ లగ్నం ముహూర్తాన మధ్యాహ్నం 12 గంటలకు ఉభయసభల్లో బడ్జెట్ ప్రసంగం ఒకేసారి ప్రారంభిస్తారు.
కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
కొత్త బడ్జెట్‌లో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్ద పీట వేయనున్నట్లు తెలిసింది. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉంది. ప్రస్తుతం పాఠశాల వరకే ఈ పథకం అమలవుతోంది. దీనిని కాలేజీ విద్యార్థులకు కూడా అమలు చేస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్'ను కూడా ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. ఒకటో తరగతి నుంచి జూనియర్ కాలేజీ వరకు దీనిని అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ పథకం కింద దాదాపు 21 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురానుంది. గిగ్ వర్కర్ల సంక్షేమానికి 'వెల్ఫేర్ ఫండ్'ను ప్రకటించనుందని సమాచారం. దేవాదాయ శాఖ పరిధిలోని వృద్ధ అర్చకులకు పెన్షన్లను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. పారా అథ్లెట్లకు ఇళ్ల స్థలాలు, ఇతర ప్రోత్సాహకాల కోసం నిధుల కేటాయింపు ఉంటుందని భావిస్తున్నారు. కల్యాణ లక్ష్మి పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.1,00,116లతో పాటు తులం బంగారం ఇస్తామని 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. దీనిపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. కానీ... బంగారం ధర విపరీతంగా పెరిగిపోవటంతో.. తులం బంగారానికి బదులు కల్యాణ లక్ష్మి కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.1,00,116లకుమరో రూ.50 వేలు కలిపి రూ.1,50,116 ఇవ్వాలని బడ్జెట్‌లో ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. ఇటీవలే ప్రభుత్వం ఉద్యోగులకు ఆరోగ్య పథకాన్ని సర్కారు ప్రకటించింది. ఉద్యోగుల మూల వేతనాల నుంచి 1.5 శాతం చొప్పున ప్రతి నెలా మినహాయించి, ఈహెచ్‌ఎ?స కార్పస్ ఫండ్‌లో కలుపుతారు. ఇలా మొత్తం రూ.528 కోట్లు జమ కానున్నాయి. ఇంతే మొత్తం రూ.528 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద బడ్జెట్‌లో కేటాయించే అవకాశాలున్నాయి.

# పశ్చిమాసియా భగ్గు

## ఇరాన్ సౌత్‌పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి

**ప్రతీకారంగా ఖతార్‌లోని రస్ లఫాన్‌లో ఇరాన్ విధ్వంసం**

**దెబ్బతిన్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ రిఫైనరీ**

**సౌదీ, యూఏఈ, కువైట్ చమురు క్షేత్రాలపైనా దాడులు**

**ఆపకుంటే మేమూ యుద్ధంలోకి వస్తాం.. సౌదీ హెచ్చరిక**

**సౌత్‌పార్స్‌పై ఇజ్రాయెల్ దాడి విషయం నాకు తెలియదు**

**ఇరాన్ వెనక్కు తగ్గకుంటే నాశనం చేస్తాం: ట్రంప్**

**హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు మేం సాయం చేస్తాం**

**జపాన్‌తోపాటు పలు యూరప్ దేశాల వెల్లడి**

**దాడులతో నిలిచిపోయిన గ్యాస్, చమురు ఉత్పత్తి**

**భారత్ సహా ప్రపంచ దేశాలపై తీవ్ర ప్రభావం**



**న్యూఢిల్లీ, మార్చి 19: మీడియా టుడే**
పశ్చిమాసియా తగలబడుతోంది. మూడు వారాలుగా సాగుతున్న ఇరాన్- అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధంలో తాజాగా ఇరుపక్షాలు పరస్పరం అత్యంత కీలకమైన చమురు, సహజవాయు క్షేత్రాలు, రిఫైనరీలు, ఇతర ఇంధన మౌలిక వసతులపై భీకర దాడులు మొదలుపెట్టాయి. దీంతో ప్రపంచాన్ని చమురు, గ్యాస్ ధరల మంటలు చుట్టుముట్టాయి. ఇరాన్‌కు వెన్నెముక వంటి సౌత్‌పార్స్ సహజ వాయు క్షేత్రంపై ఇజ్రాయెల్ బుధవారం క్షిపణి దాడులు చేయటంతో ఇరాన్ ప్రతీకారంతో చెలరేగిపోయింది. పొరుగున ఉన్న ఖతార్‌కు జీవనాడి వంటి రస్ లఫాన్ పారిశ్రామిక నగరంలోని సహజవాయు క్షేత్రం, రిఫైనరీపై క్షిపణులు, డ్రోన్లతో గురువారం విరుచుకుపడింది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు (ఎల్‌ఎన్‌జీ) సరఫరాదారు అయిన ఈ క్షేత్రం తీవ్రంగా దెబ్బతిన్నది. మరోవైపు ఎర్ర సముద్రం ఒడ్డున ఉన్న సౌదీ అరేబియాకు చెందిన కీలకమైన సామ్‌రెఫ్ రిఫైనరీపై కూడా ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. ఇటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని చమురు మౌలిక వసతులపై దాడులు కొనసాగించింది. ఈ దాడులు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించాయి. అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. చమురు, గ్యాస్ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉండటంతో ఆర్థిక వ్యవస్థల్లో వణుకు మొదలైంది. దీని ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడేఅవకాశం ఉంది. భారత్ తన ఎల్‌ఎన్‌జీ దిగుమతుల్లో 40 శాతం ఖతార్ నుంచే తెచ్చుకుంటోంది. పర్షియన్ గల్ఫ్‌లో ప్రస్తుతం దాదాపు 700 నౌకలు చిక్కుకుపోయాయి. గురువారం యూఏఈ, ఖతార్ తీరాల్లో నిలిపి ఉంచిన రెండు నౌకలపై కూడా దాడి జరిగింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రయోగించిన క్షిపణి వెస్ట్‌బ్యాంక్‌లో పడటంతో ముగ్గురు పాలస్తీనా మహిళలు మరణించారు.

**మేమూ యుద్ధంలోకి దిగుతాం: సౌదీ**
ఇరాన్ తరచూ తమదేశంపై దాడులు చేస్తుండటంతో సౌదీ అరేబియా గురువారం తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. దాడులు ఆపకుంటే తాము కూడా యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని సౌదీ విదేశాంగమంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ గురువారం హెచ్చరించారు. సహనానికి కూడా హద్దు ఉంటుందని స్పష్టంచేశారు. రియాద్ నగరం, ఇతర చమురు రిఫైనరీలపై ఇరాన్ ప్రయోగించిన 5 బాలిస్టిక్ క్షిపణులను కూల్చివేసినట్లు పేర్కొన్నారు.

ఒకవేళ సౌదీ కనుక యుద్ధంలో అడుగుపెడితే.. ఆ దేశంతో రక్షణ ఒప్పందం ఉన్న పాకిస్థాన్ కూడా సౌదీకి రక్షణగా యుద్ధంలోకి దిగాల్సి ఉంటుంది. కాగా, ఖతార్, యూఏఈ కూడా ఇరాన్‌కు హెచ్చరికలు జారీచేశాయి. తమదేశంలోని ఇరాన్ రాయబారులు 24 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఖతార్ గురువారం ఆదేశించింది.

**దాడులు జరిగింది వీటిపైనే...**
ఈ గ్యాస్ క్షేత్రం ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్‌ఎన్‌జీ ఉత్పత్తిదారు. దీనిని ఖతార్ ఎనర్జీ సంస్థ నిర్వహిస్తోంది. రస్ లఫాన్ ప్రపంచంలో అతిపెద్ద పారిశ్రామిక నగరాల్లో ఒకటి కూడా. ఇరాన్‌కు చెందిన సౌత్‌పార్స్, ఈ రస్ లఫాన్ ఒకే గ్యాస్ ఫీల్డ్‌లో ఉన్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో ఉత్తరం వైపు ఉన్న క్షేత్రాన్ని రస్ లఫాన్ అని పిలుస్తారు. ఇది ఖతార్‌కు చెందినది. దక్షిణం వైపు ఉన్న క్షేత్రాన్ని సౌత్‌పార్స్ అని పిలుస్తారు. ఇది ఇరాన్‌కు చెందినది. ఇక్కడ 1970ల్లో గ్యాస్ నిక్షేపాలను కనుగొన్నారు. దీనిని ఇరుదేశాలు పంచుకుంటున్నాయి. రస్ లఫాన్ పేరుతో ఖతార్ 20 ఏళ్లలోనే అతిపెద్ద పారిశ్రామిక నగరాన్ని అభివృద్ధి చేసింది. ఇక్కడి నుంచి ఎల్‌ఎన్‌జీ 30 దేశాలకు ఎగుమతి అవుతోంది. భారత్ కూడా తన అవసరాల్లో ఎక్కువ భాగం ఎల్‌ఎన్‌జీని ఇక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఇక్కడ ముడి గ్యాస్‌ను ప్రాసెస్ చేసి, ఏటా 77 మిలియన్ టన్నుల ఎల్‌ఎన్‌జీని ఎగుమతి చేస్తున్నారు. దీనిపై ఇరాన్ దాడి చేయటంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ క్షేత్రం తీవ్రంగా దెబ్బతిన్నదని, ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేశామని ఖతార్ ప్రకటించింది.

# ఇది రైతు నామ సంవత్సరం

**రైతు సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

**ఉగాది వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**



**హైదరాబాద్, మార్చి 19 మీడియా టుడే**
రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం రైతు నామ సంవత్సరమని వ్యాఖ్యానించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతిలో గురువారం భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు, రైతు కూలీలకు పెద్ద పండుగ ఉగాది అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకొని, పంటకు బోనస్ కూడా అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని కేంద్రం ప్రకటించడం గర్వకారణమని పేర్కొన్నారు. రైతు బాగున్నప్పుడే రాష్ట్రం సుఖశాంతులతో విరజిల్లుతుందని అభిప్రాయపడ్డారు. అందుకే 25,35,000 మంది రైతు కుటుంబాలకు రూ.20,616కోట్ల మేర రుణమాఫీ చేశామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసా పథకానికి రూ.18వేల కోట్లు ఖర్చు చేశామని, 22న మరోసారి రైతు భరోసా నిధులను విడుదల చేయబోతున్నామని వెల్లడించారు. ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు రాకుండా, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఎల్ ఎండి ప్రజా భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

### -వెంకటాచార్యులచే పంచాంగ శ్రవణం-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హాజరు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 19 :**
శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లోఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఎల్ఎండీ కాలనీలోని శ్రీ తాపాళ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు గోవర్ధన వెంకటాచార్యులు వేద మంత్రోచ్ఛవాల మధ్య పరాభవనామ సంవత్సరపు పంచాంగ శ్రవణం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతకానికి సంబంధించిన రాశీ ఫలాలు తెలియజేశారు. అలాగే రాశుల వారీగా ఫలాలు, గోచార,గ్రహస్థితులను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలంతా సుఖ శాంతులతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. శాంతి భద్రల సమస్య లేకుండా ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని, ఒక వైపు పంట దిగుబడులు పెరగడమే కాకుండా పండించిన ధాన్యానికి ప్రభుత్వపరంగా మద్దతు ధర రావడం, మరో వైపు రైతు భరోసా, బోనస్ డబ్బుల చెల్లింపులతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తున్నదని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో నిరుద్యోగ యువతీయువకులు ధీమాగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలకు మరింత మంచి జరగాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని డాక్టర్ కవ్వంపల్లి ఆకాంక్షిస్తూ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీశ్రేణులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, తిమ్మాపూర్ ఎంపీడీవో మల్లోత్ర, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్యగౌడ్, పార్టీ నాయకులు మోర రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి,గోగూరి నర్సింహారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పులి రాము,రమేశ్, అసోద శ్రీనివాస్, మాచర్ల అంజయ్య,ఓదెలు యాదవ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, పెంచాల కిషన్ రెడ్డి, మీస సత్యనారాయణ,గొల్లెన కొమురయ్య, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, జువ్వాడి మదన్మోహన్ రావు, పులి రమేశ్, కాత మల్లేశం, గొట్టె మధు,నోముల అనిల్, ఎడ్ల శ్రీధర్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# నకిరేకంటి ప్రసాద్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

### గడ్డిపల్లి సర్పంచ్ మాశెట్టి శ్రీహరి

**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 19 )**
కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీలో ప్రసాదు జ్ఞాపకార్థం వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నకిరేకంటి సుధ నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ప్రసాద్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలతో బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలకు ఆయన చేసిన సేవలు విశేషమని గుర్తుచేశారు. నేడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, ఉపసర్పంచ్ బొల్లేపల్లి అరుణ సైదులు, నకిరేకంటి రమేష్, బొల్లేపల్లి



గురురాములు, నకిరేకంటి సునీత, నరేష్, నకిరేకంటి వెంకటేశ్వర్లు, బండి కార్తీక్, సరిత, రవి, బుచ్యల వీరమ్మ, పల్ల శ్రీను, రెడబోయిన వెంకన్న, లింగయ్య, సురుగు రమాదేవి, వెంకట్, బండి పద్మ, ఎల్లేశు, కత్తి వెంకటేశ్వర్లు, చంద్రమ్మ, బండి వెంకటమ్మ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూదాన్ బాధితుల ఒక్కొక్కరి దగ్గర రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు వసూళ్లు

### 54.13 లక్షలు కట్టి మోసపోయిన 38 మంది బాధితులు - టౌన్ ఏసీపీ రమణమూర్తి కి ఫిర్యాదు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో ఉన్న భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల అక్రమార్కుల చేతుల్లో మోసపోయిన బాధితులు గురువారం ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంలో ఏసీపీ రమణమూర్తి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వారితో మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ తో పాటుగా, వివిధ పోలీస్ స్టేషన్ల లో భూదాన్ భూములు పేరుతో మోసపోయిన బాధితులు నుంచి ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. అక్రమార్కులు బాధితుల దగ్గర ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు వసూళ్లకు పాల్పడినట్టు, అలా 38 మందిని మోసం చేసి రూ. 54.13 లక్షలు వసూళ్ళు చేశారన్నారు. బాధితులందరూ " పోలబోయిన ముత్తయ్య" కు సంబధిత నగదును చెల్లించినట్టు తెలిపారు. వారు నగదు చెల్లింపుల సమయంలో ముత్తయ్య ఇచ్చిన రసీదుల నకలను పోలీసు వారికి ఇచ్చి, అట్టి వ్యక్తి చేతిలో మోసపోయినట్టు దరఖాస్తు ఇచ్చినట్టు తెలిపారు. అట్టి దరఖాస్తు విచారణలో భాగంగా పోలీసు వారు రసీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోభాబవే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, యు సి సి ఆర్ ఐ (ఎం ఎల్) పార్టీ , పి.అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి ఉన్నట్టు పేర్కొన్నారు. అయితే ఆ రసీదులు పోలబోయిన ముత్తయ్య దురుద్దేశం తో అమాయక ప్రజల ను మోసం చేయాలని భావించి అట్టి రసీదులు ఇచ్చినట్టు తేలిందని ఏసిపి తెలిపారు. కాగా ఇప్పటికే భూదాన్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న పోలబోయిన ముత్తయ్య ను జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్టు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కేసు లోతైన విచారణ కోసం ముద్దాయిని ఖానాపురం పోలీస్ వారు ముద్దాయిని పోలీస్ కస్టడీ కి కోరినట్టు తెలిపారు. సదరు విచారణలో మరికొన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఇందిరమ్మ ఇళ్ళులను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, మార్చి 19 (మీడియా టుడే):**
ఉగాది పండుగ సందర్భంగా దామరచర్ల మండలం గణేష్ పాడు గ్రామం, సీత్యా తండా గ్రామపంచాయతీ, దీరావత్ తండా లలో లబ్ధి దారుల నూతన ఇందిరమ్మ ఇళ్ళులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామని, అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెస్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన కొండ లక్ష్మణ్




**జగిత్యాల మీడియా టుడే- మార్చి 19**
జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హాసిని మెస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నేత, కేఎల్ గ్రూప్ చైర్మన్ కొండ లక్ష్మణ్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రోజు నూతనంగా ప్రారంభమైన ఈ వ్యాపారం దిగ్విజయంగా నడవాలని మెస్ కు వచ్చే వినియోగదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ , నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని తద్వారా వారి మద్దతుతో వ్యాపారం సక్రమంగా సాగాలని ఆంక్షించారు.. ఈ సందర్భంగా మెస్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు...

## వార్డ్ కౌన్సిలర్ భర్త వినూత్న నిరసన

**జగిత్యాల మీడియా టుడే- మార్చ్ 19**
జగిత్యాల పట్టణంలో ని 37వ వార్డు కౌన్సిలర్ కొక్కు అనిత భర్త కొక్కు గంగాధర్ వార్డులో చెత్త సేకరించడానికి రావలసిన ఆటో డ్రైవర్ అనారోగ్యంతో గత రెండు రోజులుగా రావడం లేదు..అయితే మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు..వార్డులో ఏ వీధి చూసిన చెత్తాచెదరంతో నిండుకొని దుర్గంధం వెదజల్లుతుంది..దీనితో



అసహనానికి గురైన వార్డ్ కౌన్సిలర్ భర్త గంగాధర్ చేత్త తరలించేందుకు స్వయంగా తానే ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరిస్తూ తానే ఆటో నడిపాడు..వార్డు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందించకపోవడంతో చెత్త తరలించాలంటే ప్రత్యామ్మయం లేకపోవడంతో ఇలా చేయాల్సి వచ్చింది అని గంగాధర్ అంటున్నాడు..

# తొలి అడుగు పడింది

- పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి నేను సైతం అంటూ ఎమ్మెల్యే యెన్నం ముందగుడు

చ- రూ. లక్ష చెక్కు అందజేత

చ- సంఘాలు, యూనియన్లు, రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టులందరినీ సభ్యులుగా తీసుకోవాలని సూచన..

చ- నాయకులు జర్నలిస్టులకు అండగా నిలువాలని పిలుపు..



**మహబూబ్నగర్, మీడియా టుడే ప్రతినిధి: మార్చి 19 :**
జర్నలిస్టుల సంక్షేమానికి తొలి అడుగు పడింది. అందుకు మహబూబ్నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదిక అయింది. పాలమూరు జర్నలిస్టుల సంక్షేమానికి నేను సైతం అంటూ మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముందడుగు వేశారు. ఇప్పటికే చెప్పిన విధంగా పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి రూ. లక్ష చెక్కును గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా జర్నలిస్టుల సమక్షంలో అందజేశారు. మాట ఇచ్చిన వారంలోపే ఆచరణలో చూపించి జర్నలిస్టుల పట్ల తనకు ఉన్న అభిమానాన్ని ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్ నియోజకవర్గంలోని ప్రతి వర్కింగ్ జర్నలిస్టును, అన్ని విభాగాల వారీగా సమీక్షించి అందరినీ కలుపుకొని, పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని సూచించారు. యూనియన్లు, సంఘాలు భేషాజాలకు వెళ్లకుండా ప్రతీ జర్నలిస్టు సంక్షేమానికి సంఘం కృషి చేయాలని పేర్కొన్నారు. విధివిధానాలను పకడ్బందీగా రూపొందించి ఆపదలో ఉన్న జర్నలిస్టులను కాపాడుకోవాలని వారికి అండగా నిలవాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగ



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 19 )**
మండలంలోని పలు గ్రామాలలో ఉగాది పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. మండల కేంద్రం లోని శివాలయంలో భక్తులుప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయం పూజారి కొంపెల్లి కృష్ణారావు మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పాడిపంటలు వెల్లివిరియాలని వ్యాపారాలు అభివృద్ధిలో సాగాలని ఆశీర్వదించారు అనంతరం భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, వెంకయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ముత్యాలు, అంజన్ రెడ్డి, చంద్రారెడ్డి, సోమయ్య ,వెంకన్న, రాము, శేఖర్, రామ్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మార్చ్ 19**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ చేర్యాల గ్రామంలోశ్రీశ్రీశ్రీలక్ష్మీనరసి ంహస్వామి ఆలయంలో ఉగాది పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ డ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ స్వామివారికి పచ్చడి కుండ సమర్పించి, అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాదం వితరణ చేశారు. పరాభవ నామ సంవత్సరంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆయన అన్నారు. జంట నగరాల పరిసర ప్రాంతాల నుండి ఆలయానికి భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వైరా రోడ్ లో యువతిపై కిడ్నాప్ యత్నం

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**



ఖమ్మం : నగరంలో పట్ట పగలు యువతి కిడ్నాప్ యత్నం జరిగింది. వైరా రోడ్డులోని స్థానిక కొత్త జివి మాల్ ఎదురుగా కారులో వచ్చిన అగంతకులు యువతి గొంతుపై కాలు వేసి తొక్కుతూ విచక్షణా రహితంగా దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. నిందితుల్లో ఒకరిని పట్టుకుని టూటౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు పార్టీ యువజన నాయకుడు లింగనబోయిన సతీష్ ముదిరాజ్ తెలియజేశారు. కొంతమంది వ్యక్తులు కారుతో సహా పరారీ అయినట్లు తెలుస్తుంది. కిడ్నాప్ కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలుగు సంస్కృతికి ఉగాది పండుగ ప్రతీక సురేష్ మాదిగ

### కొత్త సంవత్సరం సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

**మీడియా టుడే మధిర:**



శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మదిర నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఎమ్మార్పీఎస్ ఎర్రుపాలెం మండలం అధ్యక్షుడు చింతిరాల సురేష్ మాదిగ ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఉగాది పచ్చడిలోని షడ్రుసులు మనిషి జీవితంలోని సుఖదుఃఖాలు విజయోప విజ యాలను సూచిస్తాయని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం సరికొత్త ఆశయాలతో లక్ష్యంతో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబంలో ఉత్తేజం ,సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలో ఐక్యత సౌభ్రాతృత్వం పెంపొందించుకొని ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో సమాజాభివృద్ధి దిశగా కృషి చేయాలని సురేష్ మాదిగ గురువారం ఓ ప్రకటనలు పేర్కొన్నారు

## ఉగాది ఉత్సవాలను ప్రారంభించిన సర్పంచ్ పూర్ణమ్మ

### జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఉత్సవాలు



**మీడియా టుడే మధిర:**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మాటూరుపేట గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక సర్పంచి సిలివేరు పూర్ణమ్మ గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు చేతుల మీదుగా గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉగాది ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన శీలం సూరిబాబు రెడ్డి కళావేదిక నందు పలు సాంస్కృతిక, సాంఘిక కార్యక్రమాలతో ఆహుతలను కళాకారులు అలరింపజేశారు. ఇందులో ఏకపాత్రాభినయం, పౌరాణిక నాటకాలతో కళాకారులు కళా ప్రియులను అలరింప చేశారు. ఈ ఉత్సవాలకు విచ్చేసిన అతిథులకు పసందైన నోరూరించే వెజిటేరియన్ విందు ఏర్పాటు చేసి భోజన ప్రియులను సంతోషంపజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కళాకారులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే మహిళల పురోభివృద్ధి

### -మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 19 :**

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తారని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కప్పంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో వీవో భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటు ఉన్నదని ఆయన చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందుకు అనుగుణంగానే ఎలాంటి వడ్డీ లేని రుణాలు బ్యాంకులద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్నదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి మహిళా సంఘానికి 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందనిఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దాన్ని అమలు చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంతేకాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తూ మహిళలను మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, మహిళా సంఘాల పటిష్టతకు పాటుపడలేదని ఆయన విమర్శించారు. మహిళా స్వయంసేవక సంఘాలకు సంబంధించి గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను బీఆర్ఎస్ పాలకులు చేపట్టారే తప్ప కొత్తవి చేపట్టలేదన్నారు. బీఆర్ఎస్ తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘం, వీవో భవన నిర్మాణాలను వేగవంతం చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ తాట్ల తిరుపతి, ఉప సర్పంచ్ మహేష్, పార్టీ నాయకులు జె. లింగయ్య, జె రవి, రమేష్ పాశం రాజిరెడ్డి సతీష్ రెడ్డి రవికుమార్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణ కాలనీలో.**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వివో భవనం పనులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి శ్వేత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, దావు సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుదారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, గోగూరి నరసింహారెడ్డి అజయ్, మాచర్ల శీను, అలవాల బాబు, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నేదునూరులో...**

నేదునూరు గ్రామంలో వీవో భవన నిర్మాణం పనులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనకం లక్ష్మీ కొమరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్, పార్టీ నాయకులు రెడ్డి గాని రాజు, ఉప్పులేటి రాజు మామిడి అనిల్ కుమార్, గోగూరి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందు వాహిని ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**మీడియా టుడే షాద్ నగర్ మార్చి 19**




కార్యక్రమంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్, అందే బాబయ్య, మరియు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, చెట్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, మచ్చలము మురళి,క్యా మ మహేష్, గుండు అశోక్, అశోక్ పేట, అమ్మ పురం శేఖర్ గౌడ్ సల్లా మహేష్, చింతకుంట రాఘవేందర్, మ్యాడమోని మధు, మంగ శ్రీశైలం, చేతుల మీదుగాషాద్నగర్ పట్టణంలో ఈనెల 27వ తారీఖున శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా శ్రీరామ శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరుగుతుంది దానికి సంబంధించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బండారు రమేష్ గారు మాట్లాడుతూ ఈ శ్రీరామ శోభాయాత్ర లాంటి ధార్మిక కార్యక్రమాలు ర్యాలీల ద్వారానే హిందువుల మానసిక ధైర్యం పెరుగుతుందని అందువల్ల ఇటువంటి కార్యక్రమాలు హిందూ సమాజానికి అత్యంత ఆవశ్యకమని అలాగే హిందూ యువకులు మన పూర్వీకులను ఆదర్శంగా తీసుకొని ఓ బలమైన సమూహం గా దృఢనిశ్చయమైన ధర్మ రక్షణ సంకల్పంతో ముందుకు సాగాలని హిందువుల ఐక్యత ఒక్కటే హిందూ ధర్మ పరిరక్షణకు మార్గమని యువత కచ్చితంగా ధర్మ రక్షణ దేశ రక్షణ వైపు నిలబడాలని అన్నారు నేల్లి శ్రీ వర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూషాద్నగర్ పట్టణంలో గత 18 సంవత్సరాలుగా హిందు వాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ శోభాయాత్ర షాద్నగర్ యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపుతుందని , హిందూ బంధువులు శ్రీరామ శోభయాత్ర వేడుకను వీక్షించడానికి కుటుంబ సమేతంగా తరలిరావాలని, రాజకీయాలకు అతీతంగా ఇటువంటి ధార్మిక కార్యక్రమాల్లో యువత పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు, అలాగే ప్రతి హిందువు తన వంతు బాధ్యతగా తన చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న హిందూ వ్యతిరేక కార్యకలాపాలను ఎల్లవేళలా దృష్టి సారిస్తూ హిందూ ధర్మ రక్షణకై జాగృతం అయి హిందువులంతా ఏకతాటిపైకి వచ్చే విధంగా హిందూ యువత పనిచేయాలని అన్నారు.అందే బాబాయ్య గారు మాట్లాడుతూ ఈమధ్య షాద్నగర్ లో జరిగిన రెండు మూడు సంఘటనలు షాద్నగర్ సమాజానికి ఎంత మాత్రం మంచిది కాదని అందువల్ల హిందువులందరూ ఐక్యమత్యంతో ఉండి మనల్ని మనం రక్షించుకోవాలని యువత శ్రీరామనవమి యాత్రలో భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అలాగే యాత్ర చివరి వరకు యువత అండగా నిలబడాలని షాద్నగర్ పట్టణంలో జరిగే ఈ ఘనమైన వేడుకను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పసులోటి శ్రవణ్, గుడాల రమేష్, తమ్మికొండ రాజ శేఖర్, శీలం శ్రీకాంత్, పిట్టల మల్లేష్, రోళ్ళ గిరి, వినయ్, నరేష్, మల్లేష్, అక్షయ్, కొత్త సతీష్,శ్రీను, దేవేందర్, మహేష్, భాను, అనిల్, మధు,పట్టణంలోని అన్ని కాలనీలకు చెందిన హిందు వాహిని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రవీంద్రభారతిలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి








తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతి శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమ ంత్రి శ్రీ ఏదీష్ఘ్ఙబీఘీశ్రీశ్రీబ గారితో కలిసి పాల్గొన్నారు.శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించారు.ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా భగవంతుడిని ప్రార్థించారు. ఈ నెల 22న రైతు భరోసా అందించబోతున్నామని తెలియజేస్తూ రైతులకు శు భాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణలో సాదా బైనామా భూములకు సంబంధించి తొందరలోనే పరిష్కారం చూపించబోతున్నామని ముఖ్యమంత్రి శ్రీ ఏతీవఋుత్ష్టబ్ఘిఅబఎబశ్రీఘ గారు ఉగాది పండుగ శుభదినం సందర్భంగా ప్రకటించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతును రాజుగా నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు.రైతు సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటిస్తూ.. "ధరణి రూపంలో భూతమై రైతులను బాధ పెడుతున్న సందర్భంగా రైతులకు అండగా దాన్ని తరిమేసి భూ భారతితో రైతాంగ సమస్యలను పరిష్కరిస్తున్నాం. సాదా బైనామాకు సంబంధించి తొందరలోనే పరిష్కారం చూపించబోతున్నాం. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రైతాంగాన్ని గట్టెక్కించడానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు బోనస్ కూడా ఇచ్చి ఆదుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల మేరకు దేశంలో అతితక్కువ రుణభారం కలిగిన రైతులున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉండటం గర్వకారణంపరిశ్రమలు ఎన్ని వచ్చినా, ఐటీ రంగాలు ఎంతగా రాణించినప్పటికీ రాష్ట్రంలో ఇప్పటికీ ప్రధాన జీవనాధారం వ్యవసాయమే. రైతులు బాగున్నప్పుడే రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రంలో 25.35 లక్షల రైతు కుటుంబాలకు రూ. 20,616 కోట్ల 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను ఆత్మగౌరవంతో బతకడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేసింది.ప్రతి ఎకరాకు రూ. 12 వేల చొప్పున రైతు భరోసా అందిస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం 18 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద అందించింది.పండించిన పంటలపై రైతుల్లో విశ్వాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. వ్యవసాయ రంగానికి ఉచిత కరెంట్, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, రుణమాఫీ చేయడం, రైతుభరోసా అందించడంతో పాటు రైతు బీమా అమలు చేయడం వంటివన్నీ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు.ప్రభుత్వం రైతుల కోసం ప్రయత్నాలు, నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలన్నీ దేశంలో తెలంగాణ ప్రతిష్టను పెంపొందిస్తాయి. మన పొలాల్లో సమృద్ధిగా పంటలు పండినప్పుడే రాష్ట్రం సుఖశాంతులతో విలసిల్లుతుంది.." అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు @jupallyk_rao గారు, @iamkondasurekha గారు, @INC_Ponguleti రాజ్యసభసభ్యుడు@Vemnarenderredy గారు, ఎమ్మెల్సీ @Bmaheshgoud6666 గారు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ వేడుక సందర్భంగా ప్రముఖ జ్యోతిష్యులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారు పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ఆలయాలకు చెందిన అర్చకులను ముఖ్యమంత్రి గారు సత్కరించారు.

# ఏప్రిల్ 12న విద్యానగర్ శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు

**-అధ్యక్షుడు గజవాడ ఆంజనేయులు**







**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే మార్చి 19 ,**
వచ్చే నెల ఏప్రిల్ 12న ఆదివారం రోజున నగరంలోని విద్యానగర్ శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడానికి కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు గజవాడ ఆంజనేయులు తెలిపారు. ఏప్రిల్ 12 ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే సర్వసభ్య సమావేశంలో సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు. గురువారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి అమ్మవారికి పూజ అనంతరం బ్రాహ్మణోత్తములచే పంచాంగ పఠనం గావించారు. అనంతరం సభ్యులందరికీ ఉగాది పచ్చడి వితరణ, ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ కార్యవర్గం పదవీకాలం రెండు సంవత్సరములు ముగిసినందున వచ్చే నెల రెండవ ఆదివారం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడమైనదన్నారు. సమావేశం జరిగే వేదిక మరియు సమయము వారం రోజుల ముందు ప్రకటించడం జరుగుతుం దన్నారు . సంఘం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించే గౌరవ సభ్యులు అందరూ సర్వసభ్య సమావేశంలో హాజరై సంఘాన్ని ముందుకు నడిపించే నూతన నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. సంఘ అభివృద్ధికి తోడ్పడు అందించే సభ్యులు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గట్టు ఆనందం, కోశాధికారి గౌరిశెట్టి రమేష్ , కాసం సుదర్శనం, విశ్వనాధుల రాములు , గుండ ప్రభాకర్, యాంసాని సతీష్ , కాచం సురేందర్ , గజ్జల వెంకటేష్, మోటూరి భూమయ్య, చందా ప్రకాష్, నలుమాచు సంతోష్ , కటకం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ , వంగల నరహరి, కొమురవెల్లి కోటేష్, తివిరి శెట్టి సతీష్, గుండె దయాకర్, తమ్మిశెట్టి శ్రీనివాస్ , బొడ్ల కిరణ్ , కొమ్ము భూమన్న, జిల్లా నాగభూషణం , కొమ్ము రామన్న , పిప్పిరి శ్రీనివాస్ , మోటూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# “యుద్ధం -శాంతి “అనే అంశం పై శాఖా గ్రంధాలయంలో కవి సమ్మేళనం

**సామ్రాజ్య వాదులక"పరాభవం" తప్పదుయుద్ధ పోకడలను**

**ఎండగట్టిన కవితా శరాలు - అలరించిన "తెలంగాణ సాహితి" ఉగాది కవిసమ్మేళనం.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మట్టి మీద మరణ శాసనం గీస్తున్న మాంత్రికుడు వాడు. యుద్ధం ఓ శిథిల స్వప్నం. వినాశ భవిష్యత్తు శాసనం.సామ్రాజ్యవాద చావు కబురు.అంటూ ప్రముఖ కవి ,రచయిత ఎన్. తిర్మల్ తన కవిత్వంతో యుద్ధ భావ జాలాన్ని తీవ్రంగా ఎండగట్టారు.శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా తెలంగాణ సాహితి జిల్లా కమిటి ఆధ్వర్యంలో యుద్ధం - శాంతి అనే అంశంపై స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కవిసమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. యుద్ధ కాంక్ష ఓ మానసిక రుగ్మత.సామ్రాజ్య వాదులెవరికైనా అంతకంతా పరాభవం తప్పదు అని సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ సాహితి జిల్లా కన్వీనర్ కటుకోర్యువ్వల రమేష్ తన కవితలో ఉద్ఘాటించారు. కార్యక్రమానికి ముందు యుద్ధంలో మరణించిన వారికి కవులు సామూహిక మౌనంతో సంతాపం ప్రకటించారు.బాల్యాకాశం నిండా క్షిపణుల వాన.. వాళ్ళకిప్పుడు శాంతి ఆకాశం కావాలి అని కవులు గరికపాటి మణింధర్,ఇది అగ్రరాజ్య అమెరికా నీచ కుతంత్రంఅని సి. హెచ్. ఆంజనేయులు, యుద్ధం ఏం మిగిలించింది . మట్టి,మరణం,నిశ్శబ్దం.అని పొత్తూరి సీతారామారావు,భూమి బద్దలవుతుంది. వసంతం తెస్తావా పరాభవా అంటూ ఏం.వి.రమణ, తమ కవితల్లో అక్షర శతఘ్నులను సంధించారు .కవయిత్రులు శాంతి దీపం వెలిగించు అంటూ జిగీష,తన తనువెల్లా నెత్తుటి గాయాలే అని స్వాతి,యుద్ధాన్ని ధరిత్రి ఎన్నటికీ క్షమించదు అని తాళ్లూరి రాధ,మానవత్వం బ్రతికితే మనిషి బ్రతికి బట్టే నని సైకాలజిస్ట్ లక్ష్మీ,తన కవితా పంక్తులతో సభను అలరించారు.ఇంకా బషీర్,సాధన,గాజుల భారతి, జి.విద్యాసాగర్, బాలకవి మోక్షిత్ లు యుద్ధం వల్ల సంభవించే సామాజిక,ఆర్థిక,రాజకీయ పరిస్థితులపై కవితా శరాలను సంధించారు .సాహితీ వేత్తలు మువ్వా శ్రీనివాసరావు,సవ్యసాచి, కపిల రామ్ కుమార్ లు పంపిన యుద్ధ వ్యతిరేక కవితల్ని సభలో చదివారు.అనంతరం సంస్థ నిర్వాహకులు రమేష్,సాహితీ వేత్తలు కవులను ఘనంగా సన్మానించారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం


**-అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పీర్ల కృష్ణబాబు**



**ములుగు, మార్చి19**
:ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సుడిబాక గ్రామంలో పొలం పనులకు మడప భాస్కర్ కు తన పొలం దగ్గరికి వెళ్లుతున్న సమయంలో వేటగాళ్లు అడవి పందుల కోసం అమర్చిన కరెంటులో పడి 50శాతానికి పైగా కాలిపోయాడు ప్రస్తుతం హైదరాబాదులోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఒకరోజుకి లక్ష రూపాయల పైన ఖర్చు వస్తున్నది. రోజు కూలి పనులకు వెళ్లి కడుపు నింపుకునే నిరుపేద ఆదివాసి కుటుంబంలో పుట్టిన ఈ నిరుపేద కుటుంబంలో పుట్టిన భాస్కర్ సుడిబాక గ్రామంలో అందరి మన్నాలు పొంది ఒక మంచి వ్యక్తిగా జీవనం సాగిస్తుండేవాడు ఈక్రమంలో దురదృష్టం ఈ రూపంలో ఆయనని ప్రాణా ప్రాయస్థితిలో కొట్టుమిట్లాడుతున్నాడు. గ్రామం మొత్తం కూడా దుఃఖ సముద్రంలో మునిగిపోయింది ఈ క్రమంలో అమ్మ ఫౌండేషన్ వారు 30వేల రూపాయలు మడప భాస్కర్ కి వైద్య సహాయం అందించారు.అలాగే వీలును బట్టి మరింత సహాయం అందించటానికి ప్రయత్నం చేస్తామని మెరుగైన వైద్యం కోసం సంబంధిత హాస్పిటల్ యజమాన్యంతో మాట్లాడుతున్నామని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పాం అలాగే భాస్కర్ కి ఏమీ కాదని ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని ఆయన మళ్లీ తిరిగి వచ్చి గ్రామంలో అందరి వాడుగా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాం ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు చైర్మన్ డాక్టర్ పీర్ల కృష్ణబాబు మరియు ఫౌండేషన్ సభ్యులు పి స్వరూప రాణి, మౌనిక,బట్టి విజయ్ కుమార్ జాడి నవీన్ సుడిబాక గ్రామ యువకులు పెద్దలు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. బాధిత కుటుంబానికి అండగా నిలిచినందుకు సుడిభాగ గ్రామస్తులు అమ్మ ఫౌండేషన్ ని ప్రశంసిస్తూ మీకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మీరు మరింత మందికి అమ్మ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు ఆశీర్వదించారు

# బీసీలకు స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాలు అందించండి

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**మిర్యాలగూడ, మార్చి 19 (మీడియా టుడే):**
రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అధిక నిధులు కేటాయించి స్వయం ఉపాధి కింద సబ్సిడీ రుణాలు అందించాలని కోరుతూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం బీసీలకు ఇరవై వేల కోట్లు కేటాయిస్తామని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, నేటి వరకు ఇవి ఆచరణలో మాత్రం చూపడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు నిధుల విడుదలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. 2026-2027 బడ్జెట్ లో అయినా బీసీలకు న్యాయం చేయాలని బీసీ కార్పొరేషన్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి దాని ద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందించాలన్నారు. బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు, బీసీ సబ్ ప్లాన్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## వెంకటేశ్వర ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం



**నేలకొండపల్లి మార్చ్ 19 మీడియా టుడే**
నేలకొండపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారంఉగాది పర్వదిన సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి మధు. పంచాంగ శ్రవణ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కళ్యాణి. గోపి.నేలకొండపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి కైలాసపు వెంకటేశ్వర్లు. గ్రామస్తులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ కార్యవర్గం ప్రకటన






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఉగాదిపండుగను పురస్కరించుకొని ధూప దీప నైవేద్య అర్చక సంఘం కీలక నిర్ణయాన్ని ప్రకటించడం జరిగింది. కొద్ది రోజులుగా ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ కార్యవర్గంలో వాసుదేవ శర్మ సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం అలాగే నందన హరికిషన్ శర్మ సంఘము ఆదాయ ఖర్చులలో పారదర్శకతను పాటించని కారణంగా వారి స్థానంలో జనగామ జిల్లా కొడకండ్ల గ్రామ ధూప దీప నైవేద్య అర్చకులు పిండిప్రోలు నాగ దక్షిణామూర్తి ని రాష్ట్ర సంఘం అధ్యక్షులుగా, మరియు మహబూబ్నగర్ జిల్లా, అన్వాడ మండలం, ఇబ్రహీంబాద్ ధూపదీప నైవేద్య అర్చకులు గాండ్ల రవికుమార్ ను రాష్ట్ర సంఘం కోశాధికారిగా నియమిస్తూ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు అన్నావజ్జల ప్రసాద్ శర్మ, తిరునగరి వెంకటాద్రి స్వామి సంయుక్త ప్రకటన ద్వారా తెలియజేసారు.

# కోమాకుల సీతారాములకు రెడ్ క్రాస్ సంస్థ ఉగాది పురస్కారం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**




ఖమ్మం రెడ్ క్రాస్ సంస్థ ఆవరణలో నిర్వహించిన ఉగాది పర్వదిన సందర్భంగా ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు డా" వి చందర్ మోహన్ చేతుల మీదుగా మాకుల సీతారాములకు ఉగాది పురస్కారం అందజేశారు, సీతారాములు తను ఉద్యోగం చేస్తూ ఇతర అనేక సామాజిక సేవా రంగాలలో కృషి చేస్తూ రచయితగా కవిగా కళాకారునిగా చేసిన సేవల్ని గుర్తించి ఈ ఉగాది పురస్కారాన్ని అందజేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు, ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ మరియు రెడ్ క్రాస్ సంస్థ ఉమ్మడిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీతారాములకు ఉగాది పురస్కారం స్వీకరించిన సందర్భంగా కల్లూరు రచయితలు సీనియర్ సిటిజెన్లు అభినందనలు తెలిపారు

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా సుధాకర్ రెడ్డి

**మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన సుధాకర్ రెడ్డి**



**మీడియా టుడే మధిర:**
పార్టీకి చేసిన సేవను గుర్తించి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా వేమిరె డ్డిరెడ్డి సుధాకర్ రెడ్డిని నియమించారు. ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఆయన పార్టీకి విధేయుడుగా ఉంటూ దాదాపు 13 సంవత్సరాల మండల అధ్యక్షులుగా సేవలందించారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు నమ్మిన బంటుగా ఉండి మండలంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని దానికి గుర్తింపు గా జిల్లా స్థాయికి ఎదిగారన్నారు. 2006లో మామునూరు ఎంపీటీసీగా 2019 రాజులదేవరపాడు సర్పంచిగా పనిచేసి ప్రజల మన్నలను పొందారు. ఆయన పార్టీకి చేసిన కృషికి గుర్తింపుగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించటం హర్షించదగ్గ విషయమని మండల ప్రజానీకం సంతోషం వ్యక్తం చేశారు. దీనికి పలువురు పార్టీ నాయకులు ఆయనకి అభినందనలు తెలుపుతూ ఇంకా మీరు అనేక ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు

# భాషాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయి

**- బాల సాహితీ వేత్త డాక్టర్ . వాసరవేణి పర్శరాములు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 19 :** భాషాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని బాల సాహితీవేత్త డాక్టర్ వాసవేణి పరిసరాములు అన్నారు. గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవీన సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వాసరవేణి పరశురాములు మాట్లాడుతూ మన భాషను మనమే అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. మన జిల్లా సాయుధ పోరాటానికి ముఖ్య భూమిక అని ఆయన గుర్తు చేశారు. ఈ జిల్లాలో 200 మంది పీహెచ్డీ చేసిన వారు ఉన్నారని భాషా పరంగా ఇది ఎంతో గౌరవమైనటువంటి విషయమని ఆయన పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన కామ్రేడ్ : బద్దం ఎల్లారెడ్డి జన్మించిన గడప పై నేడు కవి సమ్మేళనం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. గ్రామీణ ప్రాంతంలో నవీన సాహితి ప్రారంభించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నవీన సాహితి నిర్వాహకులను సన్మానించి అభినందించారు. ఈ వొరవడిని ఇలాగే కొనసాగించాలని ఆయన నవీన సాహితి నిర్వాహకులకు సూచించారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమానికి సంధానకర్తగా నవీన సాహితీ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాజమౌళి వ్యవహరించగా ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, ఇల్లంతకుంట ఉప సర్పంచ్, గంగాధర క్షేత్ర నిర్వాహకులు మూగు నాగరాజు శర్మ , ఆనందరావు ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు డాక్టర్ జగన్ మోహన్ రావు, నవీన సాహితీ కార్యదర్శి రణం మల్లేశం మరియు కవులు తప్పెట వోదయ్య, బిల్ల సతీష్ కుమార్, రేగుల బిక్షపతి, ఎం. సుగుణ, వై. శ్రావణి, గైని శ్రీనివాస్ గౌడ్, వొల్లాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**ప్రభుత్వం మేనేపేస్టోలో పెట్టిన విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.**

**23.02 ఎకరాల భూమిని వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలి**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** గత 25 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్నారని ఆ పోరాటానికి ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ యూనియన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారపోగు వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబుకు గురువారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడక ముందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు బిఆర్ఎస్ పాలకులారా మీరిస్తారా నన్ను ఇవ్వమంటారా అని ప్రశ్నించారు. మీరివ్వకుంటే జర్నలిస్టులకు నేనే కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ విస్మరించారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు వినతి పత్రాల ద్వారా అభ్యర్థిస్తూ వస్తూ ఉంటే అనేకసార్లు హామీలిస్తూ.. అమలులో మాత్రం సిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టులకు 23.02 ఎకరాల భూమిని కేటాయించింది కానీ అప్పగించలేదు. ఆ భూమిని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని కోరారు. మంత్రులు ఇలా అనేకమార్లు హామీలు ఇస్తున్నారు కానీ ఇళ్ల స్థలాలు మాత్రం జర్నలిస్టులకు ఇవ్వడం లేదు. ఇలా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల గడిచిపోయింది. కిరాయి ఇండ్లలో జీవనం గడుపుతూ కిరాయి కట్టలేక జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్లో సీనియర్ జర్నలిస్టు కొరకొప్పుల రాంబాబు



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని గత నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుంటే జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పట్టించుకోకపోవడం, స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు. యూనియన్ కార్యక్రమాలలో జర్నలిస్టులు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించలేని పరిస్థితిలో యూనియన్ నాయకులు ఉన్నారంటే చాలా బాధాకరం. జర్నలిస్టుల పక్షాన వారి సంక్షేమం కోసం పోరాడే యూనియన్లు అయితే వెంటనే ఐకమత్యంతో కార్యచరణ చేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సాధనకు కృషి చేయాలని యూనియన్ నాయకులకు పిలుపునిచ్చారు. నిరాహారదీక్ష కు మద్దతు తెలిపిన వారిలో టీ మీడియా చైర్మన్ శనగపాటి మురళికృష్ణ, తోట గణేష్, సాయి, నీరుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ



**మందమర్రి/ మీడియా టుడే మార్చ్ 19 2026:** మంద మర్రి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సరం ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని మందమర్రి మున్నూరు కాపు సంఘం ప్రతి ఏడాది షెడ్రుషుల ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తుంది గురువారం కూడా నూతన ఉగాదిని పురస్కరించుకుని మందమర్రి బస్టాండ్ ప్రాంతంలో పట్టణ ప్రజలకు ఈ పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మందమర్రి కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మిట్ట లచ్చన్న పటేల్ పార్వతి రాజిరెడ్డి పటేళ్లు మాట్లాడుతూ ఉగాది అంటే రైతన్నలకు ఎంతో గొప్ప పండగని కనుక కాపులందరూ ఈ తెలుగు సంవత్సరాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహించుకుంటారని మందమరిలో కూడా ప్రతి ఏడాది ఈ కార్యక్రమానికి పట్టణంలోని మున్నూరు కాపు మిత్రులందరి సహకారంతో గత దశాబ్ద కాలంగా ఈ పండుగను అత్యంత సంతోషాలతో నిర్వహించుకుం టున్నామని ఇదే వరవడిని మన కాపు సంఘం మిత్రులందరూ ఎల్లవేళలా కొనసాగించాలని మన సంఘంలో ఎలాంటి బేషజాలు లేవని మనం దరం ఒకటేనని ఈ ఉగాది స్ఫూర్తితో మన ఐక్యత మరింత బలోపే తంగా కొనసాగేందుకు యువ నాయకత్వం ముందుకొచ్చి జిల్లా , మండల వ్యాప్తంగా మన సంఘాన్ని మరింత బలోపేతంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉండాలని ఉంటాయని ఆశిస్తున్నామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాకం సంతోష్ మాదాసు కుమార్ గాండ్ల సంజీవ్ బద్రి సతీష్ తోట సురేందర్ సాతిని శ్రీనివాస్ రెడ్డి సాతిని శ్రీనివాసరెడ్డి బేర వేణు కడారి శ్రీధర్ నారా లింగయ్య శ్రీనివాస్ సంగతి సంతోష్ తుపాకుల శ్రీను నల్లుల శంకర్ పాదం రవీందర్

# ముస్లిం సోదరులకు పవిత్ర మాసం "రంజాన్"

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 19, 2026:** ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాబు రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. జైపూర్ మండలానికి 350 మంజూరు చేయగా ఇందారం గ్రామానికి 250 కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో



అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ ను ప్రారంభించారు.అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎ జోన్ లో గల బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి భక్షాల పంపిణీ



**మందమర్రి / మీడియా టుడే మార్చ్ 19 2026:** మందమర్రి పట్టణ మార్కెట్ ఏరియా లో శ్రీ పరాభవ నామ సంవత్సర తెలుగువారి తొలి ఉగాది పండుగ సందర్భంగా మందమర్రి పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి మరియు భక్షాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, మందమర్రి సిఐ పరస రమేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తెలుగువారి తొలి ఉగాది పండుగ శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలు ఉగాది పండుగ లాగానే మిగతా పండుగలు కూడా శాంతియుత వాతావరణం లో ఆనంద ఉత్సాహాల మధ్య జరుపుకోవాలని సిఐ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రజిత కవచ అలంకారంలో స్వామివారు

## శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభ



**మీడియా టుడే మధిర:** కలియుగ ప్రత్యక్ష దైవం ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఆలయ అర్చకులు వైభోపేతంగా గురువారం ప్రారంభించారు. వేద మంత్రోచరణలు, మంగళ వాయిద్యముల నడుమ సాయంత్రం 5 గంటలకు తీర్థ బిందెను సాంప్రదాయబద్ధంగా తెచ్చుటతో ఉత్సవములకు అంకురార్పణ జరిగినది. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తమున స్వామివారికి సుప్రభాత సేవ,సర్వాంగ అభిషేకము, నూతన వస్త్ర అలంకరణ మరియు ఉగాది వేప పువ్వు ప్రసాదం నివేదన అనంతరం నీరాజనం మంత్రం జరిపి భక్తులకు రజత కవచ అలంకారంలో స్వామివారిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించినారు. ఉదయం 9:30 నిమిషాలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఫలితములు తెలుపుతూ పంచాంగ శ్రావణము కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఉప్పల శ్రీనివాస్ శర్మ భక్తులకు వివరించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం అంటే పరాభం అంటే ఓటమి కాదని మనలోని అహంకారం దుర్గుణాలను పరాభవించడం (ఓడించటం )అని అర్థమని ఇది ఆత్మ పరిశీలన, పరివర్తన, ఆధ్యాత్మిక ఎదుగుదలకు సామరస్యానికి ప్రాధాన్యత నిచ్చే సంవత్సరంగా పరిగణలోకి తీసుకోవాలని సంవత్సరమునకు రాజు మరియు మంత్రి ఇద్దరు శని దేవుడని తెలుపుతూ నవ నాయకులను ఏడు ఆధిపత్యములని, శుభములు అని పేర్కొన్నారు. ప్రజలందరూ భక్తి భావన కలిగి ఉండి పశుపాలకుడు కృష్ణుడు ఆగుటవలన శ్రీకృష్ణుడి అనుగ్రహంతో పశు వృద్ధి, సుభిక్షం కలుగుతుందని తెలిపారు. అనంతరం ఉదయం 10:30కు భక్త కళ్యాణం నిర్వహించారు.దేవాలయానికి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ విశేషంగా అన్నదానం జరిపించారు. సాయంత్రం 5:04నాలుగు నిమిషాలకు మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛరణలతో పెద్ద బిందె తెచ్చుట అనంతరం సాయంత్రం 6 గంటలకు యాగశాల ప్రవేశం, కలశ స్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం,దీక్షాధరణ, రక్షాబంధనం ఉత్సవములు ప్రారంభం .అనంతరం యాగశాల యందు కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ, మాజీ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల జయదేవ శర్మ, స్థానికగ్రామ సర్పంచ్ కొత్తూరు నిర్మల కుమారి, వకులామాత స్టేడియం నిర్మాత దాత తుళ్లూరు కోటేశ్వరావు, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్, గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## స్వయంసహాయక సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి భూమిపూజ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 19 :**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ లో మహిళా స్వయంసహాయక(ఐక్య) సంఘభవానాలకు గురువారం ఎమ్మెల్యే, డీసీసీ ప్రెసిడెంట్ డా మేడిపల్లి సత్యం భూమిపూజ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా అభివృద్ధికి ప్రజాప్రభుత్వం నిబద్ధతతో కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి కర్ర ప్రేమలత,మున్సిపల్ చైర్ పర్సన్ వి సరిత,వైస్ ఛైర్పర్సన్ పి మానస, ఏఎంసీ చైర్మెన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,నిజానపురం చందు,నాయకులు రాజేశం,గంగయ్య గౌడ్,రంగన్న, శ్రీనివాస్,స్వశక్తి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్సై కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, మార్చి 19 :**
ఉగాది పండుగా పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో చిగురుమామిడి ఎస్సై పృద్విధర్ గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎస్ఐ కుటుంబ సభ్యులకు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి కండువా వేసి సత్కరించారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చరిత్రను విశిష్టతను ఆలయ ధర్మకర్త శేషం నరసింహ చార్యులు,అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు ఎస్సైకి వివరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఎలాంటి వివాదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో అన్ని గ్రామాల ప్రజలు ఉండాలని కోరారు.

## రెండు రూపాయల కే 20లీటర్ల మినరల్ వాటర్

### -ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 19 :**
ప్రజలందరికీ శుద్ధమైన నీరు ఆరోగ్యానికి పునాది అని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామపంచాయతీలో ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు రూపాయలకే 20లీటర్ల క్యాన్ వాటర్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం, 20లీటర్ల మినరల్ వాటర్ క్యాన్‌ను కేవలం 2 రూపాయలకే అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు తక్కువ ధరలో శుద్ధమైన తాగునీరు అందించడమే మా లక్ష్యమన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన నీరు అందుబాటులో ఉండాలని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా కర్తవ్యం, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తాం అని తెలిపారు. మాజీఎంపిటిసి సభ్యులు సాంబారి కొమురయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ఈ విధమైన పథకాలు అమలు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ నీటి సదుపాయం వల్ల గ్రామ ప్రజలకు చాలా ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, వార్డు మెంబర్లు గట్టు రేణుక, మహమ్మద్ రజాక్, జెట్టి లత, మర్రి విజయలక్ష్మి, పంది పెల్లి కీర్తన, వంగల రాము, పిట్టల తిరుపతి, ఇరుకుల్ల సృపిత్ తదితరులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టపగలే వెలిగే స్ట్రీట్ లైట్లు

### ప్రజల సొమ్ము కరెంటు పల్లు - మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

### వెంటనే స్పందించకపోతే ఆందోళన హెచ్చరిక



**జగిత్యాల మీడియా టుడే- మార్చు 19**
జగిత్యాల పట్టణంలోని 16వ వార్డులో పట్టపగలే స్ట్రీట్ లైట్లు వెలుగుతున్న ఘటనపై స్థానిక ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచినీళ్ల బావి నుంచి ముస్లిం కమిటీ హాల్, సలీమా ఫంక్షన్ సమీప ప్రాంతం వరకు ప్రతిరోజూ పగటిపూట కూడా విద్యుత్ స్తంభాలపై అమర్చిన లైట్లు వెలుగుతుండటం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు.స్థానికుల మాటల్లో చెప్పాలంటే రాత్రివేళల్లో కొన్ని చోట్ల స్ట్రీట్ లైట్లు వెలగకపోతే ఎవరూ పట్టించుకోవడం లేదు. కానీ పట్టపగలే మాత్రం లైట్లు వెలిగిపోతుండటం ఆశ్చర్యంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఒక్కరోజు కాదు, చాలా రోజులుగా కొనసాగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఒక్కసారి కూడా పరిశీలించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు మరొక కీలక ప్రశ్న కూడా లేవనెత్తుతున్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న నేపథ్యంలో మున్సిపల్ స్ట్రీట్ లైట్లను ఈ విధంగా నిర్లక్ష్యంగా వదిలేయడం ఎంతవరకు సమంజసం? ప్రజల పన్నుల డబ్బుతో వెలిగే విద్యుత్‌ను ఇలా వృథా చేయడం సరికాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం 16వ వార్డులో పరిస్థితి రోజురోజుకు ప్రజల్లో అసహనం పెంచుతోంది. వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి స్ట్రీట్ లైట్లను తనిఖీ చేసి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలు ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు గాఢనిద్ర నుంచి మేలుకుని పట్టణంలో స్ట్రీట్ లైట్ల పరిస్థితిని పూర్తిగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ప్రజలే రోడ్లపైకి రావాల్సి వస్తుందని 16 వార్డ్ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# ప్రగతి గ్రామ సమైక్య మహిళా దినోత్సవ వేడుకలు

- 500 మంది మహిళలతో ఘనంగా వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిర్ పాషా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి
- విశిష్ట అతిథులుగా వసుంధర షాపింగ్ మాల్ తాటిపల్లి శంకర్ బాబు దంపతులు
- ఎస్ కే టి జ్యూవెలరీస్ దోసపాటి క్రాంతి- డాక్టర్ సాగరిక గైనకాలజిస్ట్ మాతా శిశు ఆస్పటల్
- యు పి హెచ్ సి డాక్టర్ నేహా - డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ రూప
- డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సెక్రటరీలకు ఘన సన్మానం



**చుంచుపల్లి మార్చ్ 19(మీడియా టుడే)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య వివో పద్మ ఆధ్వర్యంలో వసుంధర షాపింగ్ మాల్ ఎంజీ రోడ్డు తాటిపల్లి శంకర్ బాబు ఎస్ కె టి జువెలరీస్ విద్యానగర్ దోసపాటి క్రాంతి కొత్తగూడెం వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా సింగరేణి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి వసుంధర షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు దంపతులు ఎస్ కే టి జువెలరీస్ దోసపాటి క్రాంతి మహిళా శిశు సంక్షేమ శాఖ డిస్టిక్ కోఆర్డినేటర్ రూప డాక్టర్ సాగరిక గైనకాలజిస్ట్ మాతా శిశు ఆస్పటల్ రామవరం పెనగడప పిహెచ్సి డాక్టర్ నేహా గౌతమ్ పూర్ సర్పంచ్ కళ్యాణి విద్యానగర్ సర్పంచ్ శాంతి శ్రీ ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్ రుద్రంపూర్ ఉపసర్పంచ్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలని నిరంతరం మహిళను గౌరవించాలని ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని వారన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని వారన్నారు. మాజీ చైర్పర్సన్ సీతా లక్ష్మీ మాట్లాడుతూ భర్త కాపు కృష్ణ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అంతకుముందు టీచర్గా పని చేశానని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నారని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యానిర్వహకులు వివోఏ పద్మ రత్నకుమార్ ని అభినందించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ టిఆర్ఎస్ నాయకురాలు కాపు సీతాలక్ష్మి.. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ చదివే మహిళ సాధికారతకు ప్రధాన ఆధారమని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛనిస్తూ మంచి విద్యను అందించాలని వారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. మహిళల కొరకు ఇందిరా శక్తి అనే కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్ని రంగాల్లో మహిళలు ఉండాలని ప్రభుత్వం ఇటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని పథకాలు మహిళా చేతుల్లోనూ ఉంటున్నాయని భర్త వంద రూపాయలు ఇవ్వు అనే పరిస్థితి వచ్చిందని మహిళా విజయమని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డిస్టిక్ కో ఆర్డినేటర్ రూప మాట్లాడుతూ ఈ సంక్షేమ శాఖలో ట్రాన్స్జెటర్ మహిళలు బాలికలు అందరికీ అండగా ఉంటుందని ఎవరైనా మనకు కష్టం వస్తే 181 కి కాల్ చేయవచ్చు అని మీకు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకోవాలని వారు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించిన ప్రగతి గ్రామ సమాఖ్య. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం వందమంది మహిళలను సన్మానించడం జరిగింది. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పంచాయతీ మహిళ సెక్రటరీలను శ్వేత మండల సమైక్య సీసీలు చుంచుపల్లి మండల వివో ఏల కు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన ప్రగతి గ్రామ సమైక్య. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమాఖ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ఆర్గనైజర్ రత్నకుమార్.ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కమిటీ సభ్యులు ఉమా సుమ లావణ్య మల్లేశ్వరి మహిళ సాదరిక సభ్యులు అకౌంటెడ్ ప్రియాంక సీసీ రాము రమతిరుపతి ఏపీఎం అబ్దుల్లా యూనియన్ బ్యాంకు మేనేజర్ రాములు ఫీల్డ్ ఆఫీసర్ సిబ్బంది నిహారిక శృతి దేవి స్టాఫ్ నర్స్ ఎస్తేర్ సిపిఐ మహిళా అధ్యక్షురాలు రత్నకుమారి పంచాయితీల మహిళా సెక్రటరీలు జక్కంపూడి షర్మిల వివో ఏలు స్వర్ణ రేఖ రేష్మా రోస్ రమ జయ జాల విజయ కావ్య మై మున్నీసా స్వరూప లక్ష్మి యమునా శ్రీలత లావణ్య సంకీర్తన మహేశ్వరి సరిత అకౌంటెంట్ వింధ్య ఎమ్మెస్ అధ్యక్షురాలు రాజకుమారి. అందర్నీ ఉత్తేజపరిచిన యాంకర్ స్నేహ. డిస్టిక్ కో ఆర్డినేటర్ మోరే రూప వేసిన డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది కార్యక్రమం విజయవంతంలో కృషిచేసిన రిపోర్టర్లు రిషి గోపి కిరణ్ శ్రీనివాస్ మేకల జ్యోతి ప్రోగ్రాం లైవ్ అందజేసిన సత్య డిజిటల్ బృందం కి కృతజ్ఞతలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమైక్య.

# ఖమ్మం డిసిసిలో నేలకొండపల్లికి సముచిత స్థానం

### మామిడి. బచ్చలకూరి.రేగూరి. ఆరికట్ల. పసుపులేటి లకు దక్కిన పదవులు



**నేలకొండపల్లి మార్చి 19 మీడియా టుడే**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయంమేరకుగురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గాన్ని నియమించంది. జిల్లా కమిటీలో నేలకొండపల్లి మండలానికి ఐదు పదవులు దక్కాయి. నేలకొండపల్లి గ్రామపంచాయతీ భారీ సర్పంచ్ మామిడి వెంకన్నను జిల్లా పార్టీ కార్యదర్శిగా.పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా పనిచేసిన బచ్చలకూరి నాగరాజుకు జిల్లా స్పోక్స్ పర్సన్ గా. నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. కొరట్ల గూడెం మాజీ ఎంపీటీసీ మెంబర్ రేగూరి వాసవికి జిల్లా పార్టీ కార్యదర్శి. బుద్ధారం గ్రామానికి చెందిన నేలకొండపల్లి మాజీ సొసైటీ చైర్మన్ కు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నెలకొండపల్లి సర్పంచిగా పోటీ చేసి ఓటమి పాలైన పసుపులేటి శ్రీలతను జిల్లా కార్యవర్గ సభ్య రాలుగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మామిడి వెంకన్న. బచ్చలకూరి నాగరాజు. రేగూరి వాసవిలు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో వారు బి ఆర్ ఎస్ కి వ్యతిరేకంగా. కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు పలు కార్యక్రమాలు నిర్వహించి పార్టీ అభివృద్ధి కృషి చేశారు.ఆరెకట్ల గురవయ్య. గత కొన్ని సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయన నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ గా పనిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు పదవులు రాటానికి సహకరించిన. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు. పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు. తెలంగాణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కు. డిసిసి అధ్యక్షుడు మృతి సత్యనారాయణకు. డిసిసి మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు. ఖమ్మం పార్లమెంటు సభ్యుడు రామసహాయం రఘురామిరెడ్డికి. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. నెలకొండపల్లికి చెందిన ఐదుగురికి జిల్లా కమిటీల స్థానం దక్కటం పట్ల. కొడాలి గోవిందరావు. జెర్రిపోతుల సత్యనారాయణ. నెల్లూరు భద్రయ్య. కుక్కల హనుమంతరావు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి వెర్రిపోతుల అంజని.చిలక బత్తిన వీరబాబు. సదాశివపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఆలపాటి సురేష్. దుంపల సుధాకర్. తదితరులు హర్షం ప్రకటించారు.

# ఉగాది (గుడిపడ్వ ) మనదేనా పరిశీలన

## ( ఉగాది పర్వదినం సందర్భంగా )




**నేలకొండపల్లి మార్చి 19 మీడియా టుడే**

నిజమైన చరిత్ర ఎక్కడ దొరుకుతుంది!బ్రాహ్మణులు చెప్పిందే ఈ దేశ చరిత్రగా చరిత్రకు ఎక్కింది...." కుట్రలు చేయడం లో బ్రాహ్మణుల మించిన వారు లేరు" , కుట్రలతో నంద వంశాన్ని కూల్చిన చాణక్యుడి వంశం వీళ్ళు....కక్ష లు ,కార్పణ్యాయలు బ్రాహ్మణ వ్యవస్త సొత్తు ,కుట్రలు కుతంత్రాలు వీరి స్వభావం ,మౌర్య రాజు బృహదత్తు ని కుట్ర తో చంపిన పుష్యమిత్ర శృంగుని నుండి శివాజీ మహారాజ్ హత్య వరకు బ్రాహ్మణ వ్యవస్త రాజ్యకాంక్ష స్పష్టంగా కనబడుతుంది...అసలు పండగ మనదేనా అంటూ చరిత్ర చెబుతున్నాడు అనుకుంటున్నారా సోదరులారా !చరిత్ర ను మీకు చెప్పడం కాదు ఇది వెతకడం ,చరిత్రను శోదించడం ...ఛత్రపతి శివాజీ పై కుట్ర...ఛత్రపతి శివాజీ మహరాజ్ చరిత్ర కి ఈ ఉగాది (గుడిపడవా) కి సంబంధం అక్షర నిజం ,చరిత్ర సాక్ష్యం ,ఛత్రపతి శివాజీ కి విషం పెట్టి ఆయన దగ్గర ఉన్న బ్రాహ్మణ మంత్రులు చంపినారు అన్నది అక్షర సత్యం శివాజీ మహరాజ్ ఏప్రిల్ 03 1680 నాడు చనిపోవడం జరిగింది ఈ చనిపోవడం అనేది రక్తం కక్కుకోవడం వలన అని చరిత్ర లోవ్రాయబడింది ,ఈయన చనిపోయిన తరువాత ఈయన కుమారుడయిన శాంభాజి మహరాజ్ శివాజీ మరణాన్ని విష ప్రయోగం వలన చనిపోవడం జరిగింది అని నిర్ధారణ చేశాడుతన తండ్రి మరణానికి కారణమైన శివాజీ మంత్రులు కూడా ను అయిన బ్రాహ్మణులూ అంమాజి దత్తో కులకర్ణి ,మోరో పోత్ పింగల్, హీరోజు ఫర్జాశీ డ్ ,బాలాజీ అవజీ అనే వాళ్ళను శాంబాజి మహరాజ్ ఉరితీయడం జరిగింది .అసలు బ్రాహ్మణులూఎందుకు శివాజీని చంపారు...చాతుర్వర్ణ వ్యవస్థ ప్రకారం క్షత్రియుడు రాజ్యశీ పారిపాలనచేయాలి కాని శివాజీ శూద్రుడు.శివాజీ కి రాజ్యాభిషేకాన్ని చేయడానికి ఇక్కడి బ్రహమనుడు నిరకరిస్తే ఎక్కడో వారణాసి నుండి గగాభట్టు అనే బ్రాహ్మణుడు కాలి బొటన వ్రేలి తో శివాజీ నుదిట తిలకం దిద్దుతారు,ఇది బ్రాహ్మణులు శివాజినీ అవమానిశీ చిన తీరు.దీనికితోడూ శంబాజి కి తండ్రి సంస్కృతశీ నేర్పిశీచడంకూడా ఒక కారణం ,శాంబాజి మహరాజ్ "బుద్ధ దర్శన0" అనే ఒక గ్రంథశీ సంస్కృతశీ లో వ్రాయడంజరిగిందిఇవి అప్పటి బ్రాహ్మణుల కు నచ్చలేదు అందుకే శివాజీ ని చంపారుశంబాజి మహరాజ్ హత్య – ఉగాదిపండగ...శంబాజి మహరాజ్ బ్రాహ్మణల ఉరితీయడతో పగ పెంచుకున్న బ్రహ్మనులు కుట్ర తో ఔరంగజేబుతో చర బట్టించి అయన కనుగుడ్లు పీకి తల మొండశీ వేరు చేశారు , అయన తలను కర్రకు గుచ్చి వీధుల గుండా తిప్పి బ్రాహ్మణులూ విజయోత్సవాలు చేసుకున్నారు శాంబాజి పై పగ తీర్చుకున్న బ్రాహ్మణులూ ఆ రోజునుండి అంటే 1689 వ సంవత్సరం నుండి ఒక కర్రకు బ్రాహ్మణుల చెంబు బోర్లించి (శంబాజి రాజు తలకు చిహ్నం)గా దానికి ఒక జెండా కట్టి వాళ్ళ ఇళ్లమీద ఉంచుతారు . అదే ఇక్కడ ఉగాది మహారాష్ట్ర లో గుడిపడ్వాగా పిలుసుతారుబ్రాహ్మణ వ్యవస్త ను ,కుల ధర్మాన్ని కాపాడటం కోసం బ్రహ్మనులు ఎంతకయిన తెగిస్తారు అని ఇప్పుడు మనకు యిట్టె అర్థం అవుతుంది,మనలనే చంపి మనతోనే పండగచేయిస్తున్నారు ఒక ముస్లిం ను రాజు గా ఒప్పుకుంటారుఒక పార్శీ ని రాజుగా ఒప్పుకుంటారు చివరికి బ్రిటీష్ వాళ్ళను ఒప్పుకుంటారు కాని శూద్రులు,అంటరానికులాల వారిని రాజుగా ఈ బ్రహ్మనీయ వ్యవస్త ఒప్పుకోదుమోకాలి కి బోడి గుండు కు ముడిపెట్టి కట్టుకథలు చెబుతున్నబ్రహ్మనిజాన్నీ నమ్ముతున్న ప్రజలు ఈ దేశం లో ఉన్నంత కాలం కట్టు కథలే చరిత్రగా ప్రచారమవుతాయి.శూద్రులకు చదువును ,జ్ఞానాన్ని నిరాకరించి ,బలమైన జాతులను అంటరాని జాతులుగా ఊరికి దూరంగా ఉండేలా చేసి కట్టు కథలను బ్రాహ్మణులు ప్రచారం చేశారు.హేతువుకు అందని ఈ కట్టు కథలని నమ్ముతున్న అమాయక ఈ దేశ మూలవాసులు మోసాగించబడుతూనే ఉన్నారు.ఈ కోవలోనిది ఈ దేశ పంచాంగం .బ్రాహ్మణుల దోపిడీ కోసం పండుగలను సృష్టించి ఆ పండగల చుట్టూ ఎన్నో పిట్టకథలను ప్రచారం చేశారు.ఒకటి కాకపోతే ఇంకోలా కథలను పండగలకు అపాదించారు.ఉగాది అంటే నక్షత్రాల ఆది లేదా యుగానికి ఆది అంటూ ఈ రోజునుంచే పంచాంగం ను ఈ తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు .మొత్తము 12 నెలలు 12 రాశులుగా,సూర్యుణ్ణి (నక్షత్రం), చంద్రుడు(భూమికి ఉపగ్రహం) తో కలిపి అసలు జాడే లేని రాహువు ,కేతువులు ఉన్నారంటూ ప్రచారం చేస్తూ మొత్తము నవగ్రహాలను చూయించారు. 60 సంవత్సరాలకు గాను 27 రాశులను చాంద్రమానం అంటూ ఇంకో కథను ప్రచారం లో పెట్టారు.మొత్తశీగా 12,రాశులు నవగ్రహాలు,27 నక్షత్రాలను తికమక చేస్తూ ప్రజలను పంచాంగం పేరుతో దోచుకుంటున్నారు.ఇదంతా ఒక ఎత్తైతే ప్రజలు వీళ్ళ రాశి ఫలాల స్థితిగతుల నమ్మి మోసపోతూ కూడా వారిచుట్టే తిరుగుతున్నారు.సైన్స్ ఎదుగుతున్న ఈ కాలం లో స్టీఫెన్ హాకింగ్ లాంటి శాస్త్రవేత్తలు ఖగోళాన్ని పరిశీలించిన ఈ కాలం లో కూడా సూర్యుణ్ణి గ్రహంగా చెప్పి ,సూర్యుని ప్రయణశీ 12 రాశులగుండా జరుగుతుంది అని చెబితే భారత దేశ ప్రజలు గుడ్డిగా నమ్ముతున్నారు.పంచాంగం పేరుతో దోచుకోవడానికి బ్రాహ్మణులు ఉగాదిని సృష్టించారూ.ఒక మానవ జీవి పుట్టుకకు మొదలవుతున్న పంచాంగం ,ఆ మనిషి పేరుపెట్టడం,భోజనం పెట్టడం,చదువు చెప్పడం,ఉద్యోగం,నూతన గృహంపెళ్ళి మరియు మరణం వరకు తన అధీనం లో ఉంచుకొని మనిషిని బ్రాహ్మణ బానిసగా చేసుకొని అనాదిగా ఆధిపత్యం చెలాయిస్తుంది.ఉగాది అంటే తెలుగు క్రొత్త నామా సంవత్సరం అంటూ ప్రచారం చేస్తున్న బ్రాహ్మనిజం ,దేశమంతా ఒకే రోజును కొత్త సంవత్సరం గా ఎందుకు జరుపుకోవట్లేదో ఇంతవరకు సమాధానం చెప్పలేదు.తెలుగు నామ సంవత్సరం తెలుగురాష్ట్రాలు,కర్ణాటక లో ఉగాదిగా మహారాష్ట్ర,గోవా,కొంకన లలో గుడిపడవా గా మాత్రమే ఈ తేదీలలో మొదలవుతే మిగితా రాష్ట్రాల్లోవేర్వేరు తేదీల్లో కొత్తసంవత్సరం మొదలవుతుంది.పంజాబ్ లో బాల్సకి గా ,మణిపూర్ లో చేరాఓబాగా,జమ్మూ లో నవరత్రా, కాశ్మీర్ లో నవ్రే, గుజరాత్ లో బెస్ట్ వరస్,తమిళ్ నాడు లో తమిళ్ పుతాండూ,ఇలా వేర్వేరు కొత్త సంవత్సరాది గా పిలువబడుతూ ప్రజలను అయోమయం లో నెట్టేసి ,ఇదంతా బ్రాహ్మణులకె తెలిసిన విద్యలాగా ప్రజలను నమ్మించి వాళ్ళ సొమ్మును దోచుకొంటున్నారు.కొన్ని రాష్ట్రాల ఉగాది వెనుక బ్రాహ్మణుల కుట్రలు దాగి ఉన్నాయి.వాటిలో మహారాష్ట్ర గురించి తెలుసుకుందాం.మహారాష్ట్ర లో ఉగాది...ఉగాది ఇదే రోజును మహారాష్ట్ర లో ఇదే రోజుగా చేసుకోవడానికి కారణం మనకు చరిత్ర చదివితే అర్థం అవుతుంది.క్రీస్తు శకం 17 శబ్దానికి చెందిన ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడు శశీభాజి మహరాజ్ చనిపోయిన రోజును ఉగాదిగా లేదా గుడి పడవా గా జరుపుకుంటారు. బ్రాహ్మణులు ఒక పండగకు వేర్వేరు కథనాలు ఉండేలా చూసుకుని అసలు చరిత్రను మనకు చెప్పకుండా మరుగున పడేస్తారు.శశీభాజి రాజు తన తండ్రిని చంపిన బ్రాహ్మణుల మీద పగ తీర్చుకుంటాడు.అంతే కాకుండా శూద్రుడు అయి ఉండి వేదాలు చనువుతాడు.బౌద్ధము వైపు మొగ్గు చూపి "బుద్ద దర్శనం" అనే పుస్తకం వ్రాస్తాడు.ఇవన్నీ అప్పటి బ్రాహ్మణులకు నచ్చేవి కాదు ,ఒక శూద్రుడు దేశాన్ని పరిపాలిస్తుంటే బ్రాహ్మణులు మంత్రులుగా ఉండటం వారికి రుచించేది కాదు.బ్రాహ్మణులు ఔరంగజేబు కి శశీభాజి ని పట్టించడం లో వేగులుగా పనిచేస్తారు.కలుషా కబ్జి అనే బ్రాహ్మణుడు ఔరంగజేబు కి ఈ శూద్ర మహరాజ్ ని పట్టిస్తారు.అదే మహారాష్ట్రలో సంతు తుకారాం అనే వేదాలను ప్రశ్నించినవ్యక్తిని బ్రాహ్మణుడు మాంజి చంపుతాడు .ఈ విధమైన హత్య రాజకీయాలు చేయడం లో బ్రాహ్మణులు ఆరితేరిన వారు.ఫిబ్రవరి 1,1689 సంవత్సరం లో శశీభాజి పట్టుబడితే,మార్చి 111689 న కళ్ళు పీకబడి ముక్కలు ముక్కలుగా నరకబడి చంపివేయబడుతారు. ఔరంగజేబు తో కుమ్మక్కైన బ్రాహ్మణులు శం భాజిని ఇలా దారుణంగా హతమరుస్తారు.ఇలా హతమార్చిన తరువాత ఎవరూ శశీభాజి శరీరాన్ని తాకకుండా చాటింపు వేస్తారు.ఎవరు ఈ శరీరాల ముక్కలను తాకిన చావు శిక్షగా వేస్తాము అని ప్రకటిస్తారు.శశీభాజి తలను ఒక కర్రకు గుచ్చుకొని మహారాష్ట్ర పూణే ,వాదు భద్రుక్ గ్రామ వీదులగుండా తిప్పుతారు .ఈ వాదు భద్రుక్ గ్రామము భీమా నది ప్రక్కన కోరేగావ్ కి 5 కిలోమీటర్ల దూరం లో ఉంది.వీర శశీభాజి మహరాజ్ ని దహనం చేసిన మహార్లు(దళితులు).. .ముక్కలు ముక్కలు అయిన శాంభాజి మహరాజ్ శరీరాన్ని గోవింద్ గైక్వాయిడ్ అనే మహార్ ఇంకో ముగ్గురితో కలిసి సమాది చేస్తారు.ఆ సమాది భీమా కోరేగావ్ కి దగ్గరలోని ఉంది.తరువాత మరణించిన గోవింద్ గైక్వాయిడ్ సమాధిని కూడా శాంభాజి మహరాజ్ సమాదికి దగ్గరలోనే ఉంది.భీమా కోరేగావ్ మహార్ వీరుల త్యాగాన్ని గుర్తు చేసుకోవడం కోసం యావత్ దళిత సమాజం 200 ఏళ్ల ఉత్సవాన్ని చేసుకోవడానికి జనవరి 1 ,2018 న సమాయత్తం అవుతే డిసెంబర్ 28 న గోవింద్ గైక్వాయిడ్ సమాధిని హిందు మతతత్వా శక్తులు ద్వంసం చేశారు.అయినా చరిత్ర ను ద్వంసం లేక పోయారు.లక్షలాది మంది దళితులు జనవరి ఒకటిన భీమకోరేగావ్ వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు .గుడిపడవా బ్రాహ్మణిజ ఉద్దేశ్యం...చాతుర్వర్ణ వ్యవస్థను కపాడుకుంటాం ,శూద్రుడు దేశాన్ని ఏలడానికి వీలులేదు,అవసరం అయితే ఎవరితో నైనా చేతులు కలుపుతాం కానీ చతుర్వర్ణమ్ మాయా సృష్టం అన్న భగవద్గీత సూక్తి ని తూచా తప్పకుండా పాటిస్తాం. (బైరం ప్రసాదరావు ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ నేలకొండపల్లి )

# సౌదీ-పాక్ రక్షణ బంధంలో బీటలు

**పశ్చిమాసియా సంక్షోభం ప్రభావం - ఎస్ఎండీప ఒప్పంద విశ్వసనీయతపై ప్రశ్నలు**

**సంక్షోభ సమయంలో పాక్ మౌనం చర్చనీయాంశం - ప్రాంతీయ వ్యూహాత్మక సమీకరణాల్లో మార్పుల సూచనలు**

**డెస్క్, మార్చి 19**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు సౌదీ అరేబియా-- పాకిస్తాన్ మధ్య ఉన్న వ్యూహాత్మక సైనిక రక్షణ ఒప్పందం (ఎస్ఎండీఏ) బలాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఒకప్పుడు అత్యంత బలమైన రక్షణ భాగస్వామ్యంగా ప్రచారం పొందిన ఈ బంధం, తాజా పరిణామాల నేపథ్యంలో బీటలు వారినట్లు కనిపిస్తోంది. ఇరాన్, సౌదీ అరేబియా, పాకిస్తాన్ చుట్టూ తిరుగుతున్న ఈ పరిణామాలు ఇస్లామాబాద్ విశ్వసనీయతపై అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారితీసాయి. దక్షిణాఫ్రికాకు చెందిన 'ద స్టార్' మీడియా సంస్థ తన విశ్లేషణలో ఈ అంశాన్ని ప్రస్తావించింది. ఈ ఒప్పందం కుదిరినప్పుడు, బయటి శక్తుల నుంచి ముప్పు ఎదురైతే పరస్పరం సైనికంగా అండగా నిలవాలని ఇరు దేశాలు అంగీకరించాయి. ఒక దేశంపై దాడి జరిగితే, అది ఇద్దరిపై జరిగినట్టే భావించి సంయుక్తంగా స్పందించే విధంగా ఈ ఒప్పందాన్ని రూపొందించారు. దీనివల్ల సౌదీ అరేబియాకు పాకిస్థాన్ నుంచి భద్రతాపరమైన భరోసా లభించిందని అప్పట్లో విశ్లేషకులు పేర్కొన్నారు.అయితే, 2026 ఫిబ్రవరి 28న పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సమన్వయంతో దాడులు జరగడంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులకు దిగింది. ఈ క్లిష్ట సమయంలో ఒప్పందం ప్రకారం పాకిస్థాన్ సైనిక మద్దతు అందించాల్సి ఉన్నప్పటికీ, ఎలాంటి సహాయం అందించకపోవడం సౌదీ వర్గాలను నిరాశకు గురిచేసింది. పాకిస్థాన్ తన దృష్టిని ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతలపై కేంద్రీకరించడం ద్వారా సౌదీకి అండగా నిలవకుండా తప్పించుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేశీయ రాజకీయ ఒత్తిళ్లు, అంతర్జాతీయ వ్యూహాలపై పునరాలోచన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఇది పాకిస్థాన్ విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తోంది. సంవత్సరాలుగా సౌదీ భద్రతకు అండగా ఉంటామని చెప్పిన పాకిస్థాన్, సంక్షోభ సమయంలో మౌనం పాటించడం ఆ దేశానికి ప్రతిష్ఠా నష్టాన్ని కలిగించే అంశంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో సౌదీ అరేబియా తన రక్షణ భాగస్వామ్యాలపై పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. పశ్చిమ దేశాలతో సహా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసే దిశగా డుగులు వేయవచ్చని సూచనలు కనిపిస్తున్నాయి.ఇక ఈ పరిణామం ాకిస్థాన్ దౌత్యపరమైన స్థాయిని కూడా దెబ్బతీసే అవకాశముంది. భవిష్యత్తులో ోక్షోభ పరిస్థితుల్లో పాకిస్థాన్‌పై ఆధారపడవచ్చా అనే ప్రశ్నలు ఇతర దేశాల్లో ెత్తుతున్నాయి. ఈ పరిస్థితి ప్రాంతీయంగా పాకిస్థాన్ వ్యూహాత్మక పభావాన్ని తగ్గించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




# నగరంలో ని శ్రీ మహాశక్తి ఆలయంలో హంపి పీఠాధిపతి పంచాంగ శ్రవణం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 19 :**
ఉగాది పండుగను పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి ఆలయంలో గురువారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం కన్నుల పండుగ గా జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ పాల్గొని భక్తులకు పంచాంగం శ్రవణం గావించారు. ద్వాదశ రాశుల ఫలితాలను భక్తులందరికీ వినిపించి వేద పండితులు భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ ఈ సంవత్సరం అంతా బాగుండాలని ంజయ్ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమానికి భక్తులు ,
పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ



బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టంచేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో బిఎల్వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

**న్యూఢిల్లీ:** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసు లకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామి కం గా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికి తోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీ ఎఫ్‌ల లో పెట్టుబడులు పెడుతున్నారు.





# ఆ చట్టం...వ్యవసాయానికి ఉరితాడు




కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన '2025 విత్తన చట్టం' ముసాయిదా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం కోసమే. ప్రతిపాదిత చట్టంలో కేంద్ర విత్తన కమిటీకి చైర్మన్ సహా మరో 27 మందిని ఎన్నుకోవాలనీ, షెడ్యూల్ 1 పార్ట్-ఎలో చూపిన నామినేట్ కమిటీలో మెజార్టీ కార్పొరేట్ సంస్థలకు అనుకూ లంగా ఉన్నవారినే నియమిస్తారని వేరే చెప్పనవసరం లేదు. సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్, సబ్ కమిటీలు, సెక్షన్ 10 ప్రకారం వేసే రాష్ట్ర విత్తన కమిటీల ఎంపికలో పారదర్శకత ఉండదు. 1966 విత్తన చట్టం, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 బదులుగా... 2025 విత్తనాల ముసాయిదా బిల్లును మోదీ ప్రభుత్వం విడుదల చేసింది. రానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ఆమోదించటానికి ముందు డిసెంబర్ 11వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలను కోరుతూ ఈ ముసాయిదా బిల్లును ప్రకటించింది. టాటా, బిర్లా, ఐటీసీ లాంటి సంస్థలే కాక విదేశీ కార్పొరేట్ సంస్థలైన 'మోన్‌సాంటో, బేయర్, డుపాంట్, సింజెంటా, కార్గిల్' సంస్థలు విత్తనరంగంపై పూర్తి ఆధిపత్యాన్ని సంపాదించాయి. విత్తన ధరలను ఇష్టారీతిగా పెంచటం, నాణ్యత లేనివి, పాలినేషన్ తక్కువ ఉన్నవి రైతులకు అంటగట్టి లాభాలు పొందుతున్నాయి. వాస్తవానికి విత్తన చట్టం రాజ్యాంగం రీత్యా రాష్ట్ర జాబితాలోనిది. 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఆమోదించకుండా కేంద్రం అడ్డుకున్నది. స్థానికంగా పరిశోధన జరిపిన విత్తనాలే రైతులకు ఉపయోగపడ్డాయి. విదేశీ వాతావరణంలో జరిపిన ప్రయోగాలు ఇక్కడ ఉపయోగపడవు. గతంలో బీటీ విత్తనాల వల్ల రైతులు అనేక విధాలుగా నష్టపోయారు. నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేయటం, జైలుశిక్షలు విధించటం లాంటి పెనాల్టీలు ఈ ముసాయిదా చట్టంలో లేవు. రైతుల ప్రయోజనాలకు అనుకూలంగా దేశీయ టెక్నాలజీని వినియోగించి వాతావరణ జోన్లలో ప్రయోగాలు, పరిశోధనలు చేసి రైతులకు అందించే విధంగా విత్తన చట్టాన్ని రూపొందించినప్పుడే రైతులకు మేలు జరుగుతుంది. విత్తన నాణ్యతపైనా, జెర్మినేషన్ పైనా మరింత స్పష్టత కావాలి. రాష్ట్రాల స్థాయిలో నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి విత్తన చట్ట ముసాయిదాను రూపొందించటం అవసరం. కార్పొరేట్ సంస్థలు విత్తనాల వ్యాపారం ద్వారా ఏటా వేల కోట్లు రైతుల నుంచి దోచుకుంటున్నాయి. అందుకు అవకాశం లేకుండా రైతులకు రక్షణ కల్పించేలా చట్టంలో మార్పులు చేయాలి. రైతుల సృజనాత్మక చొరవను పెంచే గ్రామీణ విత్తన కేంద్రాల అభివృద్ధిని పాలకులు గాలికి వదిలేశారు. విత్తనాలను రైతులే సొంతంగా తయారు చేసుకునే హక్కును ప్రోత్సహించకపోగా, వారిపై దొంగ అనే ముద్రలు వేసే స్థితికి వెళ్లారు. భారతదేశ విత్తన సంపదను కాపాడవలసిన అవసరం గురించి ఏనాడో మరిచిపోయారు. విత్తన స్వావలంబనను అందుబాటులోకి తీసుకురావటం, విత్తన సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచటం ద్వారా రైతుల హక్కులను కాపాడే లక్ష్యాన్ని విస్మరించారు. రైతులు తయారు చేసిన విత్తనాలను ఏదో ఒక కంపెనీ కొనుక్కుని తమ బ్రాండ్ వేసుకుని మార్కెట్లో అమ్ముకుని పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నది. పేటెంట్ ఉన్న బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే వాడాలనే ప్రమాదకరమైన అంశాన్ని ఈ ముసాయిదా బిల్లులో ప్రతిపాదించారు. ఈ బిల్లు విత్తన దిగుమతులను సరళీకరించి, బడా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టే విధంగా రూపొందించారు. ప్రపంచ విత్తన వెరైటీలను భారతదేశంలోకి విచక్షణారహితంగా అనుమతించి, దేశీయ విత్తనాభివృద్ధికి సమాధి కట్టే విధంగా ఈ బిల్లు ఉన్నది. ముసాయిదా చట్టంలో రూపొందించిన నిబంధనలన్నీ బడా కార్పొరేట్ కంపెనీలు భారతదేశ విత్తన మార్కెట్లో మరింత స్వేచ్ఛగా, దూకుడుగా ముందుకు వెళ్లటానికి ఉపయోగపడతాయి. రైతు ప్రయోజనాలకు, అంతిమంగా మన వ్యవసాయ రంగానికి ఉరితాడును బిగించే విధంగా ఉన్న ఈ విత్తన బిల్లును రైతు సంఘాలు సమైక్యంగా తిప్పికొట్టాలి.

# మోదీ సలహా విపక్షాలు పాటిస్తాయా



'ఇక్కడ శీతాకాలానిదే విజయం. అధికార సోపానాల మంచు సామ్రాజ్యాలకోసం పోటీపడాలంటే ఇక్కడ రక్తం చల్లపడాలి..' అని ఒక కవి రాసినట్లు బిహార్ ఎన్నికల తర్వాత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు చాలా స్తబ్దంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో దేశ రాజధానిని, పొరుగు ప్రదేశాలను గజగజా వణికిస్తున్న చలి గాడ్పులు తీవ్రమవుతున్నాయి. మరోవైపు చలితో పోటీపడుతున్న వాయు కాలుష్యం మరింత దట్టమై ఊపిరితిత్తుల్లోకి దూసుకుపోయి శ్వాసించడాన్ని దుర్భరంగా మారుస్తోంది. కళ్ల ముందు పొగమంచు కమ్ముకుని ఉదయాలూ, సాయంత్రాలూ కారుమబ్బుల మధ్య ప్రయాణిస్తున్నట్టు అనిపించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఊపిరి పీల్చడానికి కష్టపడుతూనే కళ్లు మండుతున్నా ఢిల్లీ వాసులు తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. 'కాలుష్య నివారణకు మీరేం చేస్తున్నారో చెప్పండి..' అని సుప్రీంకోర్టు కేంద్రంపై మరోసారి మండిపడింది! చాలా మంది మనుషుల మాదిరే సుప్రీంకోర్టుకూ జ్ఞాపకశక్తి తక్కువేనేమో? గత ఏడాది సరిగ్గా ఇవే రోజుల్లో వాయు కాలుష్యం నివారణ విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు గట్టిగా నిలదీసింది. న్యాయమూర్తులు మారుతున్నారు కాని ప్రజలకు న్యాయం మాత్రం గగన కుసుమంగా మారింది సుమా! ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలూ ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతెన్నుల్లో మార్పేమీ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది. మణిపూర్‌లో అల్లర్లు తదితర అంశాలపై చర్చకు అనుమతించలేదంటూ అప్పటి రాజ్యసభ చైర్మన్ దన్‌ఖడ్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టాయి. ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం తిరస్కరించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అదే చైర్మన్‌పై ప్రభుత్వమే విశ్వాసాన్ని కోల్పోయి ఆయనను ఇంటికి పంపిస్తుందని కానీ, ఈ ఏడాది శీతాకాల సమావేశాలు కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతాయని కాని నాడు ఎవరూ ఊహించలేదు. గత ఏడాది హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత సమధికోత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలను పూచికపుల్లల్లా పరిగణించింది. ఈ ఏడాది కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయం తర్వాత జరుగుతున్న ఈ శీతాకాల సమావేశాల్లో పాలకపక్షం సహజంగానే విజయోత్సాహంతో ఉన్నది. మరి మరింత బలహీనపడిన ప్రతిపక్షాలను బీజేపీ లెక్కచేస్తుందని మాత్రం ఎవరనుకుంటారు? ఎన్నికల్లో విజయాలు, చట్టసభల్లో సంఖ్యాబలం మాత్రమే ఒక పార్టీ జయాపజయాలకు కొలమానం కదా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో తమకు అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు ప్రతిపక్షాలు వర్షాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకున్నాయని, ఇప్పుడు ఓటమి తర్వాత తమ నిరాశా నిస్పృహలను వ్యక్తం చేసేందుకు శీతాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాయని' ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని, వైఖరిని మార్చుకోవాలని, కావాలంటే తాను అవి తమ పనితీరు మెరుగుపరుచు కునేందుకు వాటికి సలహాలు ఇస్తానని కూడా ఆయన అన్నారు. డ్రామాలు, నినాదాలకు పార్లమెంటు వెలుపల అనేక వేదికలు ఉన్నాయని, పార్లమెంట్ను ఎట్టి పరిస్థితులలోను వాటికి వేదికగా చేసుకోకూడదని ఆయన హితవు చెప్పారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇంటా బయటా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్న మోదీ సర్కార్‌ను గత వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా నిలదీశాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కూడా అవి గందరగోళం సృష్టించాయి. ప్రతిరోజూ పార్లమెంట్ ఆవరణలోనూ, ఉభయ సభల్లోనూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేయడం ద్వారా మోదీ సర్కార్‌ను ఆత్మరక్షణలో పడవేసినట్లు ప్రతిపక్షాలు భావించాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై మాత్రమే రెండున్నర రోజులు చర్చించిన ఆ సమావేశాలు అంతకు మించి ఒక్క రోజు కూడా సాగకపోయినప్పటికీ ప్రభుత్వం ఉభయ సభల్లోనూ 15 ముఖ్యమైన బిల్లులను గందరగోళం మధ్యే ఆమోదించుకోగలిగింది. వర్షాకాల సమావేశాల తర్వాత జరిగిన బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు విజయం సాధించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఆపరేషన్ సిందూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడంపై విపక్షాల విమర్శలను బిహార్ ప్రజలు పట్టించుకోలేదా? పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టారని తీవ్ర రభస చేసిన విపక్షాలను ఓటర్లు ఎందుకు విస్మరించారు? పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజలపై ప్రభావం చూపించడం లేదా? పార్లమెంట్ లోపలే కాదు, బయట కూడా 'సర్'పై విపక్షాలు నిరసన యాత్రలు, సభలు నిర్వహించాయి. అయినా ఎన్నికల ఫలితాలు మాత్రం వారు ఊహించని విధంగా వచ్చాయి. అయినప్పటికీ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచే 'సర్'పై విపక్షాలు ఉభయ సభలను స్తంభింపచేయడం మొదలుపెట్టాయి. ఢిల్లీలో ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లపై చర్చ జరగాలని డిమాండ్ చేశాయి పార్లమెంట్ ఆవరణలో సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకతో సహా ప్రతిపక్ష నేతలు అందరూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మోదీ సర్కార్ వీటన్నింటినీ మాత్రం లెక్కచేయకుండా మొదటి రోజునుంచే గందరగోళం మధ్య బిల్లులను ఆమోదింపచేసుకోవడం మొదలుపెట్టింది. చివరకు 'సర్'పై నిర్దిష్టంగా కాకపోయినా స్థూలంగా ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారం చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. చర్చించినంత మాత్రాన ఏమి జరుగుతుంది? సవరణ పేరుతో దళితులు, ఓబీసీలు, అణగారిన వర్గాల ఓటర్లను తొలగిస్తున్నారని విపక్ష నేతలు చేసే ఆరోపణలను ప్రభుత్వం అంగీకరిస్తుందా? ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారన్న విపక్షాల విమర్శలకు ప్రభుత్వం ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఓటర్ల జాబితా సవరణను వేగవంతం చేయడంతో భయాందోళనలను, పని ఒత్తిళ్లను ఎదుర్కోలేక ఒక్క బెంగాల్‌లోనే నలుగురు బీఎల్ఓలతో సహా దాదాపు 39 మంది మరణించారని ప్రతిపక్షాలు చెప్పిన విషయాల్లో వాస్తవాలు ఉన్నాయని కేంద్రం ఏకీభవిస్తుందా? సర్‌పై చర్చకు ముందు ప్రభుత్వం ఈ నెల 8, 9 తేదీల్లో వందేమాతరం లిఖించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్‌లో చర్చను నిర్వహించడం ఈ శీతాకాల సమావేశాల్లో చెప్పుకోదగ్గ విశేషం. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతాన్ని రవీంద్రుడు తొలుత కాంగ్రెస్ సదస్సులో ఆలపించారు. తదాది ఆ గీతం భారత స్వాతంత్ర్య పోరాట చైతన్య గీతమై పల్లవించింది. వందేమాతరం ఆలపించినందుకే నిజాం ప్రభుత్వం పీవీ నరసింహారావుతో సహా పలువురు విద్యార్థులను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బహిష్కరించింది. నిజానికి స్వాతంత్ర్య పోరాటం నిర్వహించిన చరిత్ర తమకు ఉన్నదని చెప్పుకుంటున్న కాంగ్రెస్ వందేమాతరం శతాబ్దిన్నర ఉత్సవాలను తానే ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్లాల్సిన విలువైన సందర్భమది. కానీ కాంగ్రెస్‌కు దక్కాల్సిన ఘనతను బీజేపీయే ఇప్పుడు దక్కించుకోవడమే కాక జాతీయవాద భావాలను పురికొల్పి తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు పెద్ద ఎత్తున సంకల్పించింది. పైగా మతశక్తులను బుజ్జగించేందుకు వందేమాతరంలో కొన్ని చరణాలను తొలగించడం ద్వారా దేశ విభజన బీజాలను కాంగ్రెస్ నాటిందని మోదీతో పాటు బీజేపీ నేతలు గుప్పించిన ఆరోపణలు కాంగ్రెస్‌ను మరింత ఆత్మరక్షణలో పడవేశాయి. ఏ చారిత్రక సందర్భంలో తాము అలా చేయవలసి వచ్చిందో, రాజ్యాంగ సభ దాన్ని ఎలా ఆమోదించిందో కాంగ్రెస్ సమర్థంగా సమర్థంగా వివరించలేకపోతున్నదా అన్న భావన కలుగుతోంది. ఇప్పుడు వందేమాతరంపై జరిగే చర్చను కూడా బీజేపీ పార్లమెంట్లో తమకే పూర్తిగా అనుకూలంగా, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మార్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తుంది. ఇలాంటి విషయాల్లో కాంగ్రెస్‌కు కాలం అనుకూలంగా లేదన్న వాస్తవాన్ని ఆ పార్టీ నేతలు అంగీకరించలేకపోతున్నారు. పార్లమెంట్ సమావేశాల సమయంలోనే డిసెంబర్ 4, 5 తేదీల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యాతో కీలకమైన సైనిక, వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడం మోదీ సర్కార్‌కు మరింత ఆత్మస్థైర్యం కలిగించే విషయం. రష్యాతో సంబంధాలను తగ్గించుకోవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి చేస్తున్న సమయంలో ఆ దేశంతో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు భారత్ నిర్ణయించుకోవడం ఒక కీలక పరిణామం, సందేహం లేదు. పుతిన్ పర్యటననూ మోదీ తన ప్రతిష్ఠను పెంచుకునేందుకు ఆయన సద్వినియోగం చేసుకుంటారనడంలో సందేహం లేదు. ఈ మొత్తం పరిణామాల క్రమంలో కాంగ్రెస్, ప్రతిపక్షాలు తమ భావి కార్యాచరణను ఏ విధంగా నిర్ణయించుకోవాలన్న విషయమై అయోమయంలో ఉన్నాయని చెప్పక తప్పదు. పార్లమెంటులో నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేయడం వల్ల సాధించేదేమీ ఉండదు. విపక్షాలను ఉద్దేశించి మోదీ చేసిన వ్యాఖ్యలను సలహాలుగా అవి ఎందుకు పాటించకూడదు? అందులో తప్పేమీలేదు. ప్రతిపక్షాలే కాదు, మన ప్రజాస్వామ్యం సుస్థిరంగా, క్షేమంగా ఉండాలని, ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరుకునేవారంతా తమ పోరాట రూపాల్ని మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదేమో!

# కాంగ్రెస్ కలహ కర్ణాటకం!



తనను తాను ఓడించుకోవడంలోను, తనకు తాను నష్టం కలిగించుకోవడంలోను పోటీపెడితే స్వర్ణపతకం దక్కేది కాంగ్రెస్ పార్టీకే అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కర్ణాటక కాంగ్రెస్‌లోని 'అంతర్నాటకం' ఇప్పటికే అనేక వారాలుగా మీడియా సాక్షిగా ఎడతెగకుండా ప్రదర్శితమవుతోంది. 'కౌన్ బనేగా ముఖ్యమంత్రి' అనే కాంగ్రెస్ తాజా రాజకీయ నాటకమది. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ (డీకేఎస్) మధ్య ఇటీవల జరిగిన ఉదయం ఉపాహార సమావేశంలో మెనూతో పాటు ప్రతి చిన్న విశేషాన్నీ మీడియా సవివరంగా నివేదించింది, విశ్లేషించింది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేందుకు మరొకరు కలహించుకుంటుండగా, ఎటూ పాలుపోని పార్టీ హై కమాండ్ ఆ ఉభయులనూ సంయమనపర చలేకపోతోంది. గందరగోళం, నియంత్రణ రాహిత్యం పెరిగిపోతోంది. ఈ శోచనీయ పరిస్థితులకు బాధ్యులు ఎవరు?

గతించిన మంచి రోజులలో అయితే ఆ ఇరువురికీ కాంగ్రెస్ సముచిత ప్రాధాన్యమివ్వగలిగి ఉండేది. అయితే అటువంటి సానుకూల పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. భారతదేశ పురాతన రాజకీయపక్షం ఇప్పుడు శక్తిహీనమైపోయింది.

అధికార వైభవం గతించిన చరిత్రగా ఉన్నది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్యపూర్వకంగా పరిష్కరించగల రాజకీయ నైపుణ్యాలు దాదాపుగా నిర్వీర్యమైపోయాయి. నాయకత్వ తగాదాలకు పరిష్కారంగా ముఖ్యమంత్రి పదవిలో, పోటీదారులను ఒకరి తరువాత మరొకరిని నియమించే పద్ధతిని అనుసరించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. నిర్మోహమాటంగా చెప్పాలంటే అదొక విడ్డూరమైన ఆలోచన. ఆచరణ యోగ్యం కానిది. కనుకనే అది పనిచేయలేదు. ముఖ్యమంత్రిగా నియమితుడైన నేత రెండున్నర సంవత్సరాల పాటు కొనసాగి, ఆ తరువాత మిగతా రెండున్నర సంవత్సరాలకుగాను ఆ పదవిని తన ప్రత్యర్థి లేదా మరొకరికి అప్పగిస్తాడా? ఈ దేశంలో ఏ నాయకుడూ స్వచ్ఛందంగా సీఎం పదవిని వదులుకోడు, అందునా ఈ కాలంలో. సిద్ధరామయ్య రెండున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న తరువాత, ఆ పదవిలో నియమిస్తామని శివకుమార్‌కు కాంగ్రెస్ జాతీయ నాయకత్వం నిజంగా హామీ ఇచ్చి ఉంటే, అది, విఫలమైన పద్ధతిని మళ్లీ అనుసరించడమే అవుతుంది. ఉపయుక్తమైన ఆలోచనేనా ఇది? గతంలో రాజస్థానలోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. మరి కర్ణాటకలో ఇప్పుడు ఆ పద్ధతి ఎందుకు పనిచేస్తుంది?

**సమస్యేమిటంటే**

కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ బాగుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ 'హై కమాండ్' సుముఖంగా లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా దానికి లేదని చెప్పడమే సత్యమవుతుంది. 2024 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ 'పునరుద్ధరణ' లేదూ, మరింత కచ్చితంగా చెప్పాలంటే బతికి బట్టకట్టిన పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల సద్భావం పెరిగింది. ముఖ్యంగా సొంత పార్టీ నేతల నుంచి గౌరవాదరాలను ఆయన తిరుగులేకుండా సముపార్జించుకున్నారు. భారత రాజ్యాంగ ప్రతిని ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అది నిర్దేశించిన విధివిధానాలను వివరిస్తూ బీజేపీ మహాశక్తిని ఆయన సమర్థంగా ఎదుర్కొన్నారు. ప్రత్యర్థులు పరిహసించినప్పటికీ కాంగ్రెస్‌లో ఆయన స్థానం మరింత సుదృఢమయింది. సంఘ్ పరివార్‌పై రాజీలేని పోరాటం చేసిన కారణంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయన నాయకత్వాన్ని ఎటువంటి ఆక్షేపణలు లేకుండా అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా? పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారా? పార్టీ సమస్త వ్యవహారాలనూ స్వయంగా చక్కబెడుతున్నారా? లేదు. అదే సమస్య. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్‌కు అప్పగించారు. వేణుగోపాల్ ఇప్పుడు కాంగ్రెస్ 'వ్యవస్థ'లో రెండో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తి. మరి పార్టీ కూడా పునశ్శక్తిమంత మయిందా? 2024లో సమకూరిన చెప్పుకోదగ్గ విజయాలు వ్యర్థమయ్యాయి. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ చతికిలపడింది..

మహారాష్ట్రలో మహిళలకు నగదు బదిలీల ద్వారా భారతీయ జనతా పార్టీ జయపతాక ఎగురవేసింది. ఢిల్లీ, బిహార్‌లలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ప్రయత్నాలు ఎల్లప్పుడూ ప్రారంభం కానివే సుమా! పరాజయం తరువాత పరాజయం పాలవుతూ కూడా కఠినమైన, వివేకవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు కాంగ్రెస్ మరింతగా సంకోచిస్తోంది. 'రాజకీయాలలో కొన్నిసార్లు, ఏ నిర్ణయాన్నీ తీసుకోకపోవడమే అత్యుత్తమ నిర్ణయం' అన్న పీవీ నరసింహారావు సుభాషితాన్ని ఔదలదాల్చింది కాబోలు!కాంగ్రెస్ హై కమాండ్‌కు గతంలో ఒక వ్యవస్థగా లేదా ఒక వ్యక్తిగా గుర్తింపు ఉండేది. ఇప్పుడు పరిస్థితి అలా లేదు. కాంగ్రెస్ వ్యవహారాలలో హై కమాండ్ అనే పదానికి కాలం చెల్లిపోయినట్టుగా కనిపిస్తోంది. ఎందుకంటే పార్టీ వ్యవహారాలను సమర్థంగా నిర్దేశించగల 'అత్యున్నత' నేత ఎవరో తెలియదుబీ నియంత్రించగల వ్యవస్థ ఉనికిలో లేదన్నది స్పష్టం. మరి కాంగ్రెస్ 'హై కమాండ్' ఎవరు? సోనియాగాంధీ ఇంకెంత మాత్రం కాదు. ఆమె ఆ అత్యున్నత బాధ్యతల నుంచి దాదాపుగా వైదొలిగారుబీ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం కాదు. సహచరులకు సమస్యలు సృష్టించడానికి ఆయన ఇష్టపడరు. అంతేగాక మార్పులకు చొరవ చూపే నేత కూడా కాదుబీ ప్రియాంకగాంధీ వాద్రా అంతకంటే కాదు. పార్టీలో ఏ నిర్దిష్ట బాధ్యతనూ ఆమెకు అప్పగించలేదు కదా. ఇక రాహుల్. కీలకమైన నిర్ణయాలు తీసుకోగల అధికారమున్న ఏకైక కాంగ్రెస్ నాయకుడు ఆయన మాత్రమే. కాంగ్రెస్ భావజాల యోధుడుగా మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నప్పటికీ పార్టీ వ్యవహారాలలో కార్యదక్షుడుగా ఆయనను ఎవరూ భావించడం లేదు. మరి కాంగ్రెస్‌కు ఇప్పుడు అత్యవసరమైనది ఘటనాఘటన సమర్థుడైన నేత కాదూ?

కర్ణాటకలో కాంగ్రెస్ ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యకు మళ్లీ వద్దాం. సులువైన, సరళమైన పరిష్కారాలు ఏవీ ఇక్కడ లేవు. సిద్ధరామయ్యకు మెజారిటీ శాసనసభ్యుల మద్దతు ఉన్నది. పైగా ఆయన ఓబీసీ నాయకుడు. మరి వెనుకబడిన వర్గాల సాధికారతకై, వారి జనసంఖ్యకు సమస్థాయిలో అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామని హామీపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓబీసీ ముఖ్యమంత్రి చాలా ప్రతిష్ఠాత్మకమైన బలం, సందేహం లేదు. శివకుమార్ వయసు 63 సంవత్సరాలు. సిద్ధరామయ్య కంటే 14 సంవత్సరాలు చిన్నవాడు. ప్రత్యర్థి కంటే అమితంగా శక్తిసామర్థ్యాలు ఉన్న నేత. సిద్ధరామయ్య వచ్చే ఏడాది ప్రథమార్ధంలో కర్ణాటకలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రిగా అద్వితీయ ప్రతిష్ఠా సంపన్నుడు అవనున్నారు. సిద్ధరామయ్య స్థానంలో శివకుమార్ ముఖ్యమంత్రి అయితే అది ఒక విధంగా పార్టీ నాయకత్వంలో తరం మార్పు అవుతుంది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్ నాయకత్వాల్లో తరం మార్పు భావనకు లభించిన అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకున్నది. ఫలితంగా ప్రజల తిరస్కరణకు గురయింది. కర్ణాటకలో మరొకసారి అటువంటి అవకాశం వచ్చింది. సిద్ధరామయ్య తేలిగ్గా ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగి వెళ్లిపోయే వ్యక్తి కాదు. ఎట్టి పరిస్థితులలోనూ అధికారాన్ని నిలుపుకునేందుకే ఆయన తప్పక ప్రయత్నిస్తారు. 2027లో సిద్ధరామయ్య ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా అధికారాన్ని శివకుమార్‌కు అప్పగిస్తారనే ఊహాగానాలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఈ తాత్కాలిక సంధి ఎంతకాలం నిలుస్తుంది? గుజరాత్‌లో మంత్రులు అందరినీ రాత్రికి రాత్రే రాజీనామా చేయాలని ఆదేశించి, వెన్వెంటనే కొత్త మంత్రివర్గాన్ని తీసుకురావడంలో భారతీయ జనతా పార్టీ సఫలమయింది.

# పార్లమెంటులో తగ్గిపోతున్న చర్చలు

ఆయన మాటలలోని వ్యంగ్యాన్ని నేను అర్థం చేసుకున్నాను. నిజానికది ఎవరికైనా అవగతమవుతుంది. పార్లమెంటరీ సమావేశాలు ప్రారంభమవడానికి ముందు ఆనవాయితీగా నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ఉభయ సభల్లో చర్చలకు, చట్టాల నిర్మాణానికి సహకరించాలని ప్రతిపక్షాలకు ప్రభుత్వాధినేతలు విజ్ఞప్తి చేయడం పరిపాటి. ఆ ప్రకారమే డిసెంబర్ 1, 2025న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ సందేశంలో 'సత్ఫలితాలను సాధించే నిర్మాణాత్మక చర్చలు వేదికగా పార్లమెంటు భాసించాలే కానీ, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటకీయ ప్రవర్తనలకు తావు కాకూడద'ని నొక్కి చెప్పారు. పార్లమెంటు సమస్త సభ్యులు, ప్రత్యేకించి ఒకటి రెండు పార్టీలనుద్దేశించి ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. శీతాకాల సమావేశాల ఆరం?భానికి ఇదొక అశుభ సూచకమేనని చెప్పాలి. మోదీ వ్యాఖ్యలను మరింత వివరంగా ఉటంకించవలసిన అవసరమున్నది: 'దురదృష్టవశాత్తు ఎన్నికలలో తమ ఓటమిని జీర్ణించుకోలేని పార్టీలు ఒకటి రెండు ఉన్నాయి. బిహార్ ఎన్నికల ఫలితాలు వెలువడి చాలా రోజులు అయిందని, పరాజితులు తమ పరాభవ భారం నుంచి కోలుకుని ఉంటారని నేను భావించాను. అయితే తాజాగా ఆ పార్టీల ప్రకటనలు విన్న తరువాత బిహార్ ఓటమి వారిని ఇప్పటికీ కలచివేస్తోందని అర్థమయింది... నినాదాలు చేసేందుకు దేశంలో చాలా ప్రదేశాలు ఉన్నాయి. మీరు ఇప్పటికే ఓడిపోయిన చోట పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సమీప భవిష్యత్తులో ఓడిపోనున్న రాష్ట్రాలలో కూడా మీరు పెద్ద పెట్టున నినాదాలు చేయవచ్చు. అయితే ఇక్కడ, పార్లమెంటులో నినాదాలకు కాకుండా విధానాలపై చర్చలకు ప్రాధాన్యమివ్వాలి'. ప్రాంతీయ పార్టీలపై కూడా మోదీ వ్యంగ్య విమర్శనాస్త్రాలను సంధించారు. 'కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్నది. అక్కడ సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న నాయకులు ప్రజల మధ్యకు వెళ్లలేకున్నారు. అయితే వారు పార్లమెంటుకు వచ్చి తమ ఆగ్రహాన్ని ఇక్కడ వ్యక్తం చేస్తున్నారు'. పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యే ప్రతిసారీ తాము దేనికీ భయపడమని, దేనినీ గోప్యంగా ఉంచవలసిన అవసరం తమకు లేదని, పార్లమెంటులో ఏ అంశంమీదనైనా చర్చించడానికి సంసిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ఉద్ఘోషిస్తుంది. అయితే ఈ నిర్నిబంధ స్వేచ్ఛకు ఒక అవరోధం ఉన్నది. అది 'నియమాలకు లోబడి చర్చ జరపాలనే' షరతు.

పార్లమెంటరీ కార్యక్రమాల నిర్వహణకు ఒక స్పష్టమైన, కచ్చితమైన నియమావళి ఉన్నది. ఆ నియమాలకు భాష్యం చెప్పడం, వాటిని అనువర్తింపచేయడమనేది ఆయా పార్లమెంటరీ రాజకీయ పక్షాల నాయకులతో సంప్రదించి సభాపతులు (లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్) తరచు ఆయా పార్లమెంటరీ పక్షాల నాయకులను సంప్రదించి తీసుకునే నిర్ణయాల మేరకు ఉంటుంది. బిల్లులు, బడ్జెట్ ప్రవేశపెట్టడం ప్రభుత్వ అజెండా. ప్రశ్నోత్తరాల సమయం (క్వశ్చన్ అవర్)లో చర్చను అనుమతించరు. ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు నిజమైన, స్వేచ్ఛాయుత చర్చ వాయిదా తీర్మానం ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా స్వల్ప వ్యవధి చర్చ ద్వారానో లేక సావధాన తీర్మానం ద్వారానో జరుగుతుంది. ఇవి సువ్యవస్థితమైన, మొదటి నుంచీ అనుసరిస్తున్న పార్లమెంటరీ పద్ధతులు, సంప్రదాయాలు. వాయిదా తీర్మానాన్ని, కొన్ని కారణాల వల్ల, ప్రభుత్వానికి అభిశంసనగా పరిగణిస్తున్నారు. దీనికి సంబంధించిన నియమం స్పష్టంగా ఉన్నది. లోక్‌సభ కార్యక్రమాల నియమావళిలో 57వ నియమం ఇలా ఉన్నది: భారత ప్రభుత్వ బాధ్యతతో ముడివడి ఉన్న, ఇటీవల సంభవించిన నిర్దిష్ట సంఘటనలపై వాయిదా తీర్మానం ద్వారా చర్చకు తొలుత నోటీసు ఇవ్వాలి. రాజ్యసభలో తక్షణ ప్రాధాన్యమున్న వ్యవహారంపై చర్చకు ముందుగా నిర్ణయించిన సభా కార్యక్రమాలను నిలిపివేసేందుకు ఎగువ సభ కార్యక్రమ నియమావళిలోని 267వ నియమం అనుమతిస్తుంది. స్వల్ప వ్యవధి చర్చ లోక్‌సభలో నియమం 193 ప్రకారం, రాజ్యసభలో నియమం 176 ప్రకారం జరుగుతుంది. తక్షణ ప్రజా ప్రాధాన్యమున్న అంశాలపై స్వల్ప వ్యవధి చర్చ జరుగుతుంది. సావధాన తీర్మాన నోటీసు చాలా నిరపాయకరమైనది. తక్షణ ప్రజా ప్రాధాన్యమున్న అంశాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు లోక్‌సభ కార్యక్రమాల నియమాళిలో 197వ నియమం, రాజ్యసభ కార్యక్రమాల నియమావళిలో 180వ నియమం సభ్యులను అనుమతిస్తుంది. సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన విషయమై మంత్రి ప్రకటన చేయవలసి ఉంటుంది. సరే, నరేంద్ర మోదీ ప్రభుత్వం పదకొండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తరువాత పార్లమెంటరీ చర్చలు ఎలా జరుగుతున్నాయో చూద్దాం. ప్రతిపక్షాలకు ప్రతి ద్వారమూ, ప్రతి గవాక్షమూ క్రమంగా మూసుకుపోయాయని నిశ్చయంగా చెప్పక తప్పదు. మోదీ సర్కార్ అంతకంతకూ మొండిగా వ్యవహరిస్తుండడంతో పార్లమెంటరీ చర్చల పరిస్థితి దిగజారిపోయింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదటి పర్యాయం అధికారంలోకి వచ్చినప్పుడు వాయిదా తీర్మానం ద్వారా చర్చకు భయపడింది. అటువంటి తీర్మానం ద్వారా చర్చవల్ల తన ప్రతిష్ఠకు కళంకం ఏర్పడుతుందని భావించడమే అందుకు కారణం. స్వల్ప వ్యవధి చర్చలు లేదా సావధాన తీర్మానం నోటీసులకు అభ్యంతరం చెప్పలేదు. అయితే ద్వితీయ పర్యాయం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రెండు రకాల చర్చల పట్ల కూడా మోదీ సర్కార్ అసహనం ప్రదర్శించింది. ద్వారం మూసివేసినా, కిటికీలను తెరిచే ఉంచింది. మూడోసారి కనీస మెజారిటీ కంటే తక్కువ సీట్లు మాత్రమే సాధించుకుని, మిత్రపక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తరువాత గవాక్షాలను సైతం మూసివేసింది. దీన్నెలా అర్థం చేసుకోవాలి? చర్చకు యోగ్యమైన తక్షణ ప్రజా ప్రాధాన్యమున్న సంఘటనలు, పరిణామాలు ఏవీ సంభవించలేదని భావించాలా? విషాదమేమిటంటే లోక్‌సభలో కంటే రాజ్యసభలో చర్చలు చాలా తక్కువగా జరుగుతున్నాయి. అసలు జరగని సందర్భాలు కూడా ఉన్నాయి. నాటి సభాపతే అందుకు కారణమని పలువురు సభ్యులు భావిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాజ్యసభకు కొత్త చైర్మన్ ఎన్నికయ్యారు. రాజ్యసభ చైర్మన్ విధులు, బాధ్యతలు ఆయనకు కొత్త కనుక వాటి నిర్వహణ పద్ధతులు, మెళకువలను సమగ్రంగా అవగాహన చేసుకునే దశలో ఉన్నారు.

# రాజ్యాధికారమే అంబేడ్కర్‌కు అసలైన నివాళి

ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేడ్కర్‌కు అత్యంత ప్రాముఖ్యం ఉంది. దేశ జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవర్ణాలవారు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాల ప్రజల మెదళ్లకు బానిస సంకెళ్లు వేసి తరతరాలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకున్నారు. స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పరిస్థితులను రూపుమాపి, దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను సరిసమానం చేసేందుకు కృషి చేసిన వ్యక్తి డా. బీఆర్ అంబేడ్కర్. 'దళిత కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలు పడి, పోరాటాలు, త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అనే గ్రంథాన్ని రచించిన ఒక విశిష్ట సంఘ సంస్కర్త'గా మాత్రమే నేటి పాలకులు అంబేడ్కర్‌ను పరిమితం చేశారు. కానీ, అణగారిన వర్గాలకు ఏ లక్ష్యాలను సాధించుకోవాలని చెప్పాడో వాటిని నేటి పాఠ్యాంశాల్లో చేర్చకపోవడం దేశ అగ్రవర్ణ పాలకుల స్వార్థబుద్ధికి నిదర్శనం. వారు అంబేడ్కర్ స్థాయిని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి రాశారు. ఆ చరిత్రే నిజమని నేడు ఎందరో విద్యావంతులు, మేధావులూ నమ్ముతుండడం విచారకరం. అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త మాత్రమే కాదు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఉచిత స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లు అంతకంటే కాదు. అంబేడ్కర్ సమానత్వాన్ని కాంక్షించారు. జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవర్ణాలకు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాలకు మధ్య ఒక స్పష్టమైన సైద్ధాంతిక గీత గీశారు. అసమానతలను పెంచి పోషించాలనుకునే అగ్రవర్ణ సమాజానికి– సమసమాజం, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలు కావాలనుకునే అణగారిన సమాజానికి మధ్య 'సామాజిక రాజకీయ సాంస్కృతిక' భావజాల పోరాటం చేశారు. భారత ప్రజలందరి మధ్యా 'స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర' భావాలు విరజిల్లాలని కలలుగని, ఆయా అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచాడు. ఒకపక్క బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేశాడు. స్వాతంత్ర్యానంతరం అగ్రవర్ణాల వారే పాలకులై, అణగారిన వర్గాలను బానిసలుగా మార్చకూడదని భావించాడు. అంబేడ్కర్ అంతటి విశాల భావాలు ఉన్నవాడు కాబట్టే ఆయన జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ ప్రజలకందించాడు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు అధికారంలోకి రావాలని ఆకాంక్షించాడు. అంబేడ్కర్ జయంతి, వర్ధంతి రోజుల్లో ఏదో హడావిడి చేయడం కాదు 'రాజ్యాధికారంతో సమాజాన్ని మార్చడం, సమాజంతో రాజ్యాధికారానికి రావడం– దీన్ని పునరావృతమయ్యేలా సామాజిక పరివర్తన చేయడ'మే అంబేడ్కర్‌కు మనం ఇచ్చే ఘనమైన నివాళి.

# ఘనంగా ఉగాది వేడుకలు..



బస్టాండ్ లో ఉగాది పచ్చడి పంపిణీ....

**రాయికల్-మీడియా టుడే-మార్చి 19 :**
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పండగ సందర్భంగా ఉదయం నుండే ఆలయాలలో భక్తుల సందతడి నెలకొంది. రాయికల్ పట్టణంలోని గుడికోట, హనుమాన్ దేవాలయంలో అర్చకులు సాయి సుధీర్ శర్మ పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో**

రాయికల్ పట్టణంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని... హిందూలంతా ఐక్యంగా ఉండాలని జిల్లా కార్యవహ గోల్కొండ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవహా వేల్పుల స్వామి, చెంగలి మహేష్, ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, తురగ రాజరెడ్డి, రాంగోపాల్, రాము, అశోక్, మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**బస్టాండ్‌లో పచ్చడి పంపిణీ**



ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు....

రాయికల్ బస్టాండ్ లో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. మన ధర్మంతో పాటు ఆచారాలను కాపాడుకోవాలని కోరారు. ఈ సమితి సభ్యులు సురేందర్, గంగాధర్, వేణు, మోహన్ రెడ్డి, భూమాగౌడ్, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



గుడికోటలో పంచాంగ శ్రవణం....

# ప్రపంచీకరణ రథచక్రం వెనక్కేనా

మూడున్నర దశాబ్దాల చరిత్రను ఒక్కమాటలో చెప్పుకోవటం కష్టం. కానీ ఆ ఒక్కమాట చుట్టూనే ఎన్నో వివాదాలూ విమర్శలూ విరామం లేకుండా చెలరేగు తూనే ఉన్నాయి. అందరూ వింటున్న పదమే అది. తేలికగా అర్థమయినట్లూ అనిపిస్తుంది. అందరి అనుభవంలోనూ ఉన్నట్లూ కన్పిస్తుంది. కానీ హాస్యం వెనకాల లోతైన గాంభీర్యం దాక్కొన్నట్లుగా ఆ పదం సూచించే పరిణామం ఆషామాషీ అయినది కాదు. గ్లోబలైజేషన్‌గా మనందరమూ పిలిచే ఆ పదం 1990ల నుంచి విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చినా, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రపంచ పరిణామాలన్నీ దాని కేంద్రంగానే జరుగుతూనే ఉన్నా.. ఆ పదం విస్తృతార్థంలోకి వెళ్లగలిగితే వెనుకటి యుగాలు కనపడతాయి. 1990ల్లో బలం పుంజుకుని 2000ల నుంచి రాటుతేలిన గ్లోబలైజేషన్‌తో మనకు తెలిసేది ఒక యుగం చరిత్రే. ప్రపంచం చూసిన అనేక గ్లోబలైజేషన్లలో అది ఒకటి మాత్రమే. మన అనుభవంలోని గ్లోబలైజేషన్ ఎంతో ప్రగాఢమైంది. కాదనలేం. అన్ని సంస్కృతులనూ అది రోడ్డురోలర్‌లాగా సమం చేసేస్తోంది. అలవాట్లలో, ఆకాంక్షల్లో, కట్టూబొట్టులో, వేషభాషల్లో, విశ్వసించే విలువల్లో ఏకత దిశగా మనుషులను పరుగులు పెట్టిస్తోంది. సొంత సంస్కృతులను కోల్పోతున్న వారిలో ఒక పట్టాన అర్థంకాని అశాంతికీ, అభద్రతకూ కారణమూ అవుతోంది. ఒక మార్పునకు అనుగుణంగా మనుషులు కుదురుకునే లోపలే మరో మార్పును గ్లోబలైజేషన్ వారి నెత్తిమీదకు తీసుకువస్తోంది. ఇవ్వాళ్టి ఉద్యోగం రేపు ఉంటుందో ఊడుతుందో తెలియదు. ఈ ఏడాది టెక్నాలజీ వచ్చే ఏడు బతికి బట్టకట్టగలదా? లేదా? అన్నది ఎవ్వరూ చెప్పలేరు. వ్యక్తులూ, కంపెనీలతో పాటు దేశాలూ ఎగుడుదిగుడులకు గురవుతున్నాయి. అందుకే డీగ్లోబలైజేషన్ కావాలంటూ దాన్ని వ్యతిరేకించే ధోరణులూ పెరుగుతు న్నాయి. దేశాల మధ్య వాణిజ్యానికి అడ్డుగోడలు కట్టాలనే వాదనలూ ఎక్కువవుతున్నాయి. మనుషుల రాకపోకలపై కట్టడులూ మొదలవుతున్నాయి. ఇప్పటి గ్లోబలైజేషన్ అర్థంకావాలంటే దీనికంటే ముందు మనుషులను ప్రభావితం చేసిన ఆరు గ్లోబలైజేషన్ల వ్యవహారాలను తెలుసుకోవాలి. మొత్తంగా సప్త ప్రపంచీకరణల మంచిచెడులను స్థూలంగా అర్థం చేసుకుంటేనే భవిష్యత్తు రూపురేఖలు బోధపడతాయి. వర్తమానంలో ఏ అడుగులు వేయాలో తెలుసుకోగలం. కొందరు గాఢంగా కోరుకుంటున్నట్లుగా ప్రపంచీకరణ రథచక్రాన్ని వెనక్కి మళ్లించటం సాధ్యమో, అసాధ్యమో తేలిపోతుంది. భౌగోళికంగా విడివిడిగా ఉన్న సమాజాల మధ్య వస్తువులూ, భావాలూ, సాంకేతిక పరిజ్ఞానాల మార్పిడులూ, మనుషుల రాకపోకలూ చరిత్ర పొడవునా ఏదో ఒకస్థాయిలో జరుగుతూనే ఉన్నాయి. అందుకే వస్తు, భావాల మార్పిడితో, మనుషుల రాకపోకలతో జన సమూహాల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడటమే గ్లోబలైజేషన్ అని స్థూలంగా చెప్పుకోవచ్చు. అయితే అది అన్ని సందర్భాల్లోనూ ప్రశాంతంగా జరగలేదు. ఇచ్చిపుచ్చుకునే రీతిలో మొదలవ్వలేదు. యుద్ధాలు, ఆధిపత్యాలు, అణచివేతలు, కిరాతకాలతో గ్లోబలైజేషన్లు ముడిపడిపోయాయి. రక్తాలూ, కన్నీళ్లతోనే దాని చరిత్ర తడిసింది. సుదీర్ఘ దృష్టితో చూస్తే మానవ సమాజాలన్నీ కాలక్రమంలో ప్రగతిమెట్లు ఎక్కినట్లు కనపడతాయి. కానీ ప్రతి ప్రగతిమెట్టు కిందా కొందరు నలిగిపోయారు. విజేతలూ, పరాజితులూ లేకుండా గ్లోబలైజేషన్ లేదు. సప్తప్రపంచీకరణల్లో ఈ రెండు సమూహాలూ ఉన్నాయి. వేల సంవత్సరాల చరిత్రలో ప్రపంచీకరణలు అనదగిన పరిణామాలను విడివిడిగా వివరించే రచనలు బోలెడు ఉన్నాయి. వాటికి భిన్నంగా ప్రపంచీకరణను ఏడుయుగాలుగా (ద ఏజెస్ ఆఫ్ గ్లోబలైజేషన్) వర్గీకరించి బాగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చింది ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త జఫరీ డి.శాక్స్ అనే చెప్పుకోవాలి. ఏడు గ్లోబలైజేషన్లలో మొదటిది పాతరాతియుగం, రెండోది కొత్తరాతియుగం... మూడోది గుర్రాల యుగం. నాలుగోది సంప్రదాయ (క్లాసికల్) యుగం. అయిదోది సముద్రాన్వేషణ యుగం. ఆరోది పారిశ్రామిక యుగం. ఏడోది డిజిటల్ యుగం. పాతరాతియుగంలో మానవసమూహాలు ఆహార అన్వేషణ కోసం ఒకచోట నుంచి ఇంకోచోటికి వెళ్లటం చాలా సాధారణం. ఆ క్రమంలోనే కొత్త వాతావరణ పరిస్థితులనూ, కొత్త జంతుప్రపంచాన్నీ, కొత్త సూక్ష్మక్రిములనూ, కొత్త వైరస్‌ల లోకాన్నీ ఎదుర్కొన్నారు. వాటి ప్రభావానికీ గురయ్యారు. వారికి తారసపడ్డ నియాండర్తల్, డెనిసోవన్స్ లాంటి పురాతన మానవ జాతులు కొన్ని అంతరించిపోయాయి. కొత్తవారితో యుద్ధాలూ, కొట్లాటలూ జరిగాయి. బతికిబట్టకట్టిన వారితో క్రమేపీ సాంస్కృతిక, శారీరక సంపర్కాలూ జరిగాయి. క్రీస్తుపూర్వం 70వేల సంవత్సరాల నుంచి 10,000 సంవత్సరాల వరకూ అంటే 60 వేల ఏళ్లు మనుషులు రాతి ఆయుధాలతో కొత్త ప్రాంతాలకు సంచరిస్తూనే ఉన్నారు. అప్పుడే ఒక విచిత్రం జరిగింది. మానవప్రమేయం లేకుండానే జరిగిన ఒక పరిణామం రెండో గ్లోబలైజేషన్‌కు కారణమైంది. క్రీస్తుపూర్వం 10,000 ఏళ్ల నాటికి మంచుయుగం ముగిసింది. వాతావరణం వేడెక్కింది. వ్యవసాయానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. జంతువులను మచ్చికచేసుకోవటం మొదలైంది. ఆహార అన్వేషణ పోయి ఆహార ఉత్పత్తి మొదలైంది. స్థిరనివాసం కోసం గ్రామాలు ఏర్పడ్డాయి. శ్రమవిభజన సర్వసామాన్యమైంది. దీన్నే కొత్తరాతి యుగంగా పిలిచారు. ఇది ఏడువేల ఏళ్లు (క్రీస్తుపూర్వం 10,000 నుంచి 3,000 వరకూ) కొనసాగింది. సుదూరప్రాంతాలతో వ్యాపారాలు కూడా మొదలయ్యాయి. గ్రామాల మధ్య వస్తుమార్పిడులూ సాధారణమయ్యాయి. వ్యవసాయ గ్రామాలు విస్తరిస్తున్న కొద్దీ ఆదిమతెగలతో యుద్ధాలూ మొదలయ్యాయి. మార్పును అంగీకరించకుండా పాతజీవితాన్ని అంటిపెట్టుకున్న తెగలు ఆ యుద్ధాల్లో అంతరించటమో, దూర ప్రాంతాలకు తరలివెళ్లటమో జరిగింది. కొత్త జీవితాన్ని అంగీకరించిన తెగలు వ్యవసాయాన్ని నేర్చుకుని గ్రామాల్లో కుదురుకున్నాయి. రాగి, కాంస్యం లాంటి లోహాల వాడకంతో సమాజం కొత్త మలుపు తిరిగిందని మనందరమూ భావిస్తాం. కానీ వాటి కంటే గుర్రాలను మచ్చికచేసుకోవటంతోనే ప్రపంచీకరణ మూడో యుగం మొదలైందని శాక్స్ కొత్త ప్రతిపాదన చేశారు. ఆ అశ్వయుగం క్రీస్తు పూర్వం 3000%-%1000 వరకూ అంటే రెండువేల ఏళ్లు కొనసాగింది. దీని అర్థం తదనంతర కాలంలో గుర్రాల పాత్ర తగ్గిందని కాదు. వేరే ఇతర పరిణామాలకు ప్రాధాన్యం లభించింది. అశ్వయుగంతో రథాలు వాడుకలోకి వచ్చాయి. గుర్రాలపై సవారీ మొదలైంది. సుదూర ప్రాంతాల మధ్య సమాచార సౌకర్యాలు మెరుగుపడ్డాయి. నేలను దున్నటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. ఇక గుర్రాల ప్రవేశంతో యుద్ధరీతులే మారిపోయాయి. తెగల పెద్దల పెద్దరికం స్థానంలో రాజులు వచ్చి రాజ్యాలు ఏర్పడటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. మంచి గుర్రాలు అందుబాటులో ఉన్న రాజ్యాలు ఇతర ప్రాంతాల మీద ఆధిపత్యాన్ని సంపాదించాయి. గుర్రాలతోనే గ్రామాలపై ప్రభుత్వాలు అదుపుఆజ్ఞలను సాధించగలిగాయి. క్రీస్తుపూర్వం 1000 ఏళ్ల నుంచి క్రీస్తుశకం 1500 దాకా కొనసాగిన సంప్రదాయ యుగంలో రాజ్యాలూ సామ్రాజ్యాలూ విజృంభించాయి. ఇప్పుడు ప్రపంచంలో ప్రబలంగా ఉన్న మతాలన్నీ ఈ యుగంలో పుట్టి, బలపడి, విస్తరించినవే. తత్వశాస్త్రాలు, రాజకీయ సిద్ధాంతాలు అప్పుడే తలెత్తాయి. రాజరికాలు నిలదొక్కుకునేందుకు అవి ఎంతగానో తోడ్పడ్డాయి. రాజులు దైవాంశసంభూతులనే భావాలకు ప్రాచుర్యం అలాగే వచ్చింది. సామ్రాజ్యాలతో విడివిడి సమాజాల మధ్య సంబంధాలు బలపడి సంస్కృతులు విపరీతంగా ప్రభావితం అయ్యాయి. మధ్యప్రాచ్యంలో పుట్టిన క్రైస్తవం యూరప్ అంతటా విస్తరించటమూ అందులో భాగమే. ఇస్లాం ఆసియా, ఆఫ్రికాలకు శరవేగంగా పాకింది. బౌద్ధం భారత్‌ను దాటి తూర్పు, ఆగ్నేయాసియాలను విపరీతంగా ప్రభావితం చేసింది. సముద్రయాన యుగంలో (1500%-%1800) యూరప్ దేశాలు అమెరికా ఖండాన్ని కనుగొనటమే కాదు ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధిపత్యాన్ని సాధించాయి. బానిసలుగా లక్షలాది ఆఫ్రికన్లను అమెరికాకు తరలించారు. ఖండాతర యుద్ధాలు మొదలయ్యాయి. యూరోపియన్లు అంటించిన జబ్బులతో, చేసిన యుద్ధాలతో అమెరికా ఖండంలో స్థానికజాతులన్నీ అంతర్ధానమైపోయాయి. బలవంతపు వ్యాపారలావాదేవీలు అన్నిచోట్లా మొదలయ్యాయి. చైనా, భారత్ లాంటి సుదీర్ఘ నాగరికత గల దేశాల ప్రాబల్యం క్షీణించింది. తుపాకీ, మరఫిరంగులు, శతఘ్నుల ధాటికి ఆసియా, ఆఫ్రికాలు కకావికలయ్యాయి. పారిశ్రామిక యుగంతో (1800%-%2000) ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. బొగ్గు వినియోగంతో మొదలైన పారిశ్రామిక విప్లవం ఆవిరియంత్రంతో వడివడిగా అడుగులు వేసి.. మోటారు వాహనాలు, కరెంటు, రైళ్లు, విమానాలు, టెలిఫోన్లు, అత్యాధునిక యుద్ధ ఆయుధాల వినియోగంతో ప్రపంచ చిత్రాన్నే మార్చివేసింది.

# పేరుమార్పుతో సరా

వలసపాలనాకాలపు వాసనలను వదిలించుకొనే పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. గవర్నర్ల అధికారిక నివాసం రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం నుంచి సూచన పేరిట ఆదేశాలు అందడంతో రాష్ట్రాలు ఆ పనిలో ఉన్నాయి. పేరులో ఏమున్నది, మార్చితే పోయేదేమున్నది అనుకోవచ్చును గానీ, అంతా పేరులోనే ఉందని అనుకోబట్టే కేంద్రం ఈ పథకాన్ని ప్రకటించినమాట నిజం. పేరు మార్చినంతనే ప్రయోజనం లేదు, పేరు కాదు, ముందు బుద్ధి మారాలి, మీ తీరుమారాలి అని తమిళనాడు పాలకుడు స్టాలిన్ వంటివారు గిల్లుతున్నారు కానీ, పేరు మార్పుతో తమకు మరింత మన్నన దక్కుతుందని, రాజకీయ పెన్నిధి సమకూరుతుందని బీజేపీ నమ్ముతోంది. కొత్త నామఫలకం తీర్చిదిద్దిన ఆ భవనంలో ఇకముందు కూడా ఉండేది, ఉండబోయేది ఆ గవర్నరే. మారింది నివాసం పేరే కానీ ఆ వ్యవస్థ కాదు. గవర్నర్ వ్యవస్థే బ్రిటిష్ వలసపాలనా కాలం అవశేషం. బ్రిటిష్‌కాలంలో గవర్నర్లంటే అధికారం, అహంకారం, అణచివేత, అమానుషత్వాల కలబోత. ఆ వ్యవస్థను మనం ఇంకా కొనసాగించుకుంటూ, మరోపక్క కేవలం పేరుమార్చడం ద్వారా అది ప్రజలపక్షమని సందేశం ఇవ్వదల్చుకున్నట్టు ఉంది. రాజ్ స్థానంలో లోక్ అనడం ద్వారా దీనిని జనభవనంగా జనులందరూ విశ్వసించాలని కేంద్రం ఆలోచన కావచ్చు. బాగానే ఉంది కానీ, జనంతో ప్రత్యక్ష సంబంధం లేని, వారు నేరుగా ఎన్నుకోని, ఇంకా చెప్పాలంటే ప్రజలకు పరిచయం కూడా లేని గవర్నర్ అధికారిక నివాసాన్ని ప్రజాభవనంగా నామకరణం చేయడంలో ఔచిత్యమేమిటని లోకుల అనుమానం. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా, తమకు నచ్చినవారిని, సైద్ధాంతికంగా తాము మెచ్చినవారిని ఈ పదవిలో నియమిస్తుంది. వారు మేధావులు కావచ్చు, సకలవిద్యాపారంగతులు కావచ్చును కానీ, ప్రధానంగా ప్రధాని ఎంపికలో తమ మాట వినే లక్షణం పనిచేస్తుంది. ఆయన సూచనమేరకు రాష్ట్రపతి వద్దు కాదు లేదు వంటి సంశయాలకు తావు ఇవ్వకుండా ఆ నియామకాలు జరుపుతారు. రాష్ట్రపతికి నచ్చినంతకాలం గవర్నర్లు పదవిలో ఉంటారు తప్ప, ప్రజలు మెచ్చినంతకాలం కాదు. తన నియామకంతో సంబంధంలేని ప్రజలకు సహజంగానే గవర్నర్ జవాబుదారీ కాదు. వారు తనకు ఓటువేయరు కనుక, నేరుగా బాధ్యత వహించాల్సిన బాధ కూడా లేదు. ఆయన జవాబు చెప్పుకోవాల్సింది రాష్ట్రపతికీ, కట్టుబడాల్సింది రాజ్యాంగానికే. ప్రజలు ఎన్నుకొనే పార్టీలు, అవి ఏర్పాటు చేసే ప్రభుత్వాలు, మంత్రివర్గాలు మాత్రం ప్రజలకు తలవంచాలి, శాసనసభకు జవాబు చెప్పుకోవాలి, ప్రజాభీష్టానికి తలొగ్గాలి. కేవలం సమన్వయకర్తగా, కేంద్రం దూతగా, నామమాత్రపు పాలకుడుగా ఉంటున్న గవర్నర్ ఇంటిని జనభవనం అనడం జనానికి సరైనదిగా కనిపించడం లేదు. విపక్షాల విమర్శలను అటుంచితే, కేంద్రం ప్రతిపాదించిన ఈ మార్పుకు పౌరసమాజం నుంచి, సామాన్యజనం నుంచి సానుకూల స్పందన రాకపోవడానికి కారణం గవర్నర్ వ్యవస్థ పనితీరు. అస్మదీయులే గవర్నర్లుగా నియమితులవుతారు కనుక డబుల్ ఇంజన్ సర్కార్లకు ఏ సమస్యా రాకపోవడం సహజం. కానీ, విపక్షపార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు మరొక ప్రత్యామ్నాయ పాలనావ్యవస్థగా తయారై, ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నాం. తమిళనాడు నుంచి పశ్చిమబెంగాల్ వరకూ గవర్నర్లు తామే ప్రతిపక్షంగా, ప్రతిపక్షనాయకుడిలాగా వ్యవహరిస్తూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను విమర్శించడం, ఘర్షణపడుతూండటం, బిల్లులను తొక్కిపెట్టి, ఎటూ తేల్చకుండా వదిలేసి పాలనను స్తంభింపచేయడం గమనిస్తున్నాం. 'రాజ్' అన్నది రాజరికాన్నో, బ్రిటిష్ రాజ్యాన్నో ప్రతిబింబిస్తున్నదని, గవర్నర్‌ను అలా చూడటం, ఆయన నివాసాన్ని రాజభవనం అనడం తగదని కేంద్రం అనుకుంటున్నందుకు సంతోషించాల్సిందే. అది పాలకుడి భవనం కాదు, ప్రజల భవనమనీ, ప్రజాసేవకుడి భవనమనీ కేంద్రం సందేశాన్ని ఇవ్వదల్చుకున్నందుకు మెచ్చాల్సిందే. తదనుగుణంగా ఈ అమృతభారతంలో గవర్నర్ వ్యవస్థను ప్రజానుకూల, ప్రజాకేంద్రిత వ్యవస్థగా సరిదిద్దాలి. గవర్నర్ అధికారాలు, విధులు, బాధ్యతల్లో మార్పులేవీ లేకుండా, వారి వ్యవహారశైలి అలాగే కొనసాగుతూంటే, కేవలం ఇంటిపేరుకు జనాన్ని తగిలించినమాత్రాన వారు పండుగ చేసుకోలేరు. 'లోక్‌భవన్' అన్నందుకు ఆ మార్పు కనబడాలి.

# హామీ ఇచ్చారు నెరవేరుస్తారా

గత సాధారణ ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజంపేట బహిరంగ సభలో హామీ ఇచ్చారు.

ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్య మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. అత్యంత క్లిష్టమైన సూపర్ సిక్స్ హామీలనే స్వల్ప వ్యవధిలో నెరవేర్చిన వీరు, ఈ హామీని కూడా కచ్చితంగా నెరవేరుస్తారని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలలో గంపెడు ఆశలు రేకెత్తాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే వారికి మళ్లీ ఆశాభంగం కలిగేటట్లు కనిపిస్తోంది. చరిత్రాత్మకంగా, మౌలికవసతుల పరంగా, నైసర్గికంగా జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేట... గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. గతంలో జగన్మోహన్‌రెడ్డి రాజంపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూ రు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి హోదాలో ప్రకటించి, జీఓ కూడా విడుదల చేశారు. కానీ కొద్ది రోజులకే ఆ మెడికల్ కాలేజీని మదనపల్లికి తరలిం చారు. దానికి ప్రతిగా రాజం పేటను జిల్లా కేంద్రం చేస్తామని వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్పారు. కానీ సుదూర ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రం చేసింది వైసీపీ ప్రభుత్వం.

# కూలిన న్యాయం..



మణిపూర్ ఘోరకలిలో సామూహిక అత్యాచారానికి గురైన ఒక యువతి ఇటీవల మరణించింది. కుకీ తెగకు చెందిన ఈమెను 2023 మే 15న మీతీ తెగకు చెందిన నలుగురు యువకులు జీపులో అపహరించుకు పోయి బిష్ణుపూర్ కొండల్లో సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తరువాత ఆమెను తమ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ అనే మిలిటెంట్ గ్రూప్?కు అప్పగించారు. వారు ఆ రాత్రంతా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. తెల్లవారిన తరువాత బాత్‌రూమ్‌కు వెళ్ళడానికి వారిలో ఒకడు ఆమె కట్లు విప్పడంతో ఎలాగో తప్పించుకొని కూరగాయల ఆటోలో దాక్కొని వెనక్కు రాగలిగింది. సమస్త వ్యవస్థలు మీతీల ఆధిపత్యంలో ఉంటూ, శాంతిభద్రతలు అత్యంత క్షీణదశలో ఉన్న కారణంగా ఆమె ఎటూ కదల్లేకపోయింది. రహస్యంగా కుకీల ఆశ్రయంలో ఉంటూ, నాగాలాండ్‌లోని ఒక ఆస్పత్రిలో కొంతకాలం చికిత్స తీసుకున్న తరువాత ఆమె స్వరాష్ట్రంలో తనపై జరిగిన ఘోరంపై జూలై 21న కొంతమంది సాయంతో ఫిర్యాదు చేసింది. నిందితులకోసం తీవ్రంగా గాలిస్తున్నామని, ఇంకా ఎవరినీ అరెస్టు చేయలేదని నెలరోజుల తరువాత ప్రకటించిన పోలీసులు ఇప్పటికీ అదేమాటమీద నిలబడ్డారు. భౌతికంగానూ, మానసికంగానూ కుంగిపోయిన ఆమె తనకు న్యాయం చేకూర్చని ఈ లోకం నుంచి నిష్క్రమించింది. ఈ మూడేళ్ళలో ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సహా వివిధ ఆస్పత్రుల్లో ఆమెకు చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోయింది. గాయాల ప్రభావంతో, తీవ్ర మనోవేదనతో ఆమె జీవచ్ఛవంలాగా మారిపోయింది. తరచుగా స్పృహ తప్పి పడిపోయేదని, కన్నుమూసే ఆఖరుక్షణంవరకూ ఆ ఘోరాన్ని మరిచిపోలేదని, అవమాన భారంతో పాటు, నిందితుల్లో ఒక్కరినీ ఇప్పటి వరకూ అరెస్టుచేయకపోవడం ఆమెను మరింత కుంగదీసిందని తల్లి బాధపడుతోంది. చలాకీగా, నవ్వుతూ గలగలామాట్లాడే తన కుమార్తె తనతో తప్ప మిగతావారితో మాట్లాడటం మానేసిందని, ఒంటరిగా గదిలో ఉంటూ వొణికిపోయేదని ఆ తల్లి ఆవేదన చెందింది. మణిపూర్?లో మే తొలివారంలో మంటలు రేగి, అనతికాలంలోనే ఉధృతంగా సాగిన నేరాలూ ఘోరాలమీద ఎవరూ నోరువిప్పని, ఏ వ్యవస్థలూ అడ్డుపడని వాతావరణం ఎంతోకాలం యథేచ్ఛగా కొనసాగింది. ఇద్దరు కుకీ యువతులను మీతీ తెగకు చెందినవారు నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో ఒకటి వెలుగుచూస్తే కానీ, అక్కడి తీవ్రత బాహ్య ప్రపంచానికి తెలియరాలేదు. కానీ, దీనికి నెలరోజుల ముందే నార్త్? అమెరికన్? మణిపూర్? ట్రైబల్? అసోసియేషన్? వంటి సంస్థలు జాతీయ మహిళా కమిషన్?కు చేసిన ఫిర్యాదులో మొత్తం ఆరు దారుణాలను ప్రస్తావిస్తే అందులో ఈ ముగ్గురు మహిళలకు సంబంధించిన రెండు ఘటనలూ ఉన్నాయి. మణిపూర్?లో జరుగుతున్నదేమిటో తెలిసి కూడా ఢిల్లీ పెద్దలతో పాటు, అత్యున్నత సంస్థలు, వ్యవస్థలు స్పందించలేదన్నది నిజం. కుకీ, మీతీ తెగల మధ్య సుదీర్ఘకాలం సాగిన ఆ ఊచకోతల్లో వందలమంది మరణించారు, అనేకమంది మహిళలు అత్యాచారాలకు గురైనారు. మీతీ ముఖ్యమంత్రి బీరేన్?సింగ్? ఒక పథకం ప్రకారం కుకీ--జోలపై ఈ హింసను అనుమతించి, మీతీలకు ఆశీస్సులతో పాటు ఆయుధాలు సైతం అందించి తీవ్రంగా అప్రదిష్టపాలైనా బీజేపీ పెద్దలు ఆయనను తప్పించడానికి ఇష్టపడలేదు. చివరకు సుప్రీంకోర్టు అక్షింతలు వేశాక, అవిశ్వాస తీర్మానంలో బీరేన్? ఓటమి ఖాయమని తేలడంతో దించేయాల్సి వచ్చింది. ఎట్టకేలకు గత ఏడాది సెప్టెంబర్?లో ప్రధాని మణిపూర్? సందర్శించినా, అక్కడ ఏమీ జరగనట్టు, తానేమీ ఎరగనట్టుగా ప్రవర్తించి వచ్చేశారు. మణిపూర్?ను రాష్ట్రపతి పాలనలోకి తెచ్చి వచ్చేనెలకు ఏడాది అవుతోంది. అయినా, బాధిత కుటుంబాల వారికి అదే నిర్లక్ష్యం, నిర్లిప్తత, బాధ్యతారాహిత్యం ఎదురవుతున్నాయి. ఇప్పుడు కన్నుమూసిన యువతి కేసు సహా ఇలా జీరో ఎఫ్?ఐఆర్?లు నమోదు చేసినవేవీ ముందుకు కదల్లేదని, నిందితులను గుర్తించడం, పట్టుకోవడం జరగలేదని మీడియా విశ్లేషిస్తోంది. స్థానిక పోలీసు స్టేషన్లనుంచి సీబీఐ చేతుల్లోకి పోయిన కేసుల్లో ఈమెది కూడా ఒకటి. కేసులు తేల్చకుండా, మూయకుండా ఒక నిస్సిగ్గు నాటకం అలాగే కొనసాగుతోంది. ఇద్దరు యువతులను నగ్నంగా ఊరేగించిన ఘటన దేశాన్ని కుదిపేసింది కనుక, దానికి కారకులైనవారిలో కొందరిని మాత్రం అరెస్టుచేసి సీబీఐ కేసులు పెట్టింది. బిష్ణుపూర్ కొండల్లోనూ, మీతీ మిలిటెంట్ల చేతుల్లోనూ సామూహిక అత్యాచారానికి గురైన ఈ కుకీ యువతికి మరణానంతర న్యాయమైనా చేకూర్చమని కుకీ జో సంఘాలు చేస్తున్న డిమాండ్లు, ప్రార్థనలు ఫలిస్తే సంతోషం.

# నీటి వివాదాలకు సామరస్యమే పరిష్కారం



తెలుగు రాష్ట్రాలు విడిపోయి దశాబ్దం దాటినా నీటి వివాదం మాత్రం ఇంకా సమసిపోలేదు. కృష్ణా, గోదావరి జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్- తెలంగాణల మధ్య కొనసాగుతున్న వివాదం చూస్తే, 'ఇది నిజంగా పరిష్కారం కాని సమస్యేనా?' అనే ప్రశ్న తలెత్తుతుంది. కృష్ణా నీటి వివాద పరిష్కారానికి చట్టాలున్నాయి, కమిషన్లున్నాయి. బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వంటి బోర్డులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ... అన్నీ ఉన్నాయి. కానీ, నీటిని రాజకీయ అస్త్రంగా మార్చడంతోనే అసలు సమస్య మొదలవుతోంది. కృష్ణానది వార్షిక సగటు నీటి లభ్యత 2,578 టీఎంసీలు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?కు 811 టీఎంసీల నీటిని కేటాయించారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు (సుమారు 63శాతం), తెలంగాణకు 299 టీఎంసీల (సుమారు 37 శాతం) కేటాయింపులపై, అప్పటి ముఖ్యమంత్రులుగా ఉన్న చంద్రబాబు, కేసీఆర్ సమక్షంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఒప్పందం జరిగింది. ఇవి తాత్కాలిక ఏర్పాట్లు మాత్రమే, శాశ్వత కేటాయింపులు కావు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అపెక్స్ కౌన్సిల్?లో సంతకం చేసిన కేసీఆర్, అధికారం దూరమయ్యాక నేడు జల రాజకీయం చేస్తున్నారు. ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రగిలించి రాజకీయంగా లబ్ధిపొందాలన్న దురాశతోనే నీటి నిప్పును రాజేస్తున్నారు. చంద్రబాబును బూచిగా చూపుతున్నారు. బీఆర్?ఎస్ చేస్తున్న ప్రచారంతో తామెక్కడ రాజకీయంగా వెనుకబడిపోతామోననే భయంతో కాంగ్రెస్ పార్టీ కూడా బీఆర?స్?కు వంత పాడుతోంది. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కావాలంటే జూరాల నుంచి వరద నీటిని ఆ ప్రాజెక్టుకు తరలించాలి. అలా అయితే ఏపీ, తెలంగాణ మధ్య నీటి వివాదం ఉండదు. కానీ పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం నుంచి నీటిని తీసుకుంటామనడంతోనే వివాదం మొదలైంది. తెలంగాణ కొత్త ప్రాజెక్టుల (కాళేశ్వరం, పాలమూరు--రంగారెడ్డి) ద్వారా ఎగువ ప్రాంతాల్లోనే ఎక్కువ నీటిని నిల్వ చేసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ దిగువన ఉండటంతో, సమయానికి నీరు రాకపోవడం ప్రధాన సమస్య. కృష్ణా డెల్టా రైతాంగంపై దీని ప్రభావం తీవ్రంగా పడుతోంది. గోదావరి నది సగటు నీటి లభ్యత 3,000 టీఎంసీలకు పైగా ఉంది. వాస్తవ వినియోగం కేవలం 1,500 టీఎంసీలకు లోపే. అంటే సగం కంటే ఎక్కువ నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఇక్కడే వివాద పరిష్కారానికి కీలక దారి ఉంది. గోదావరి నీటిని సమర్థవంతంగా వినియోగిస్తే కృష్ణాపై ఒత్తిడి తగ్గుతుంది. రాష్ట్రాల మధ్య వివాద తీవ్రత కూడా తగ్గే అవకాశం ఉంటుంది. 2019లో తెలుగు రాష్ట్రాల సీఎంలు జగన్, కేసీఆర్ ఇద్దరూ హైదరాబాద్?లోని ప్రగతి భవన్?లో సమావేశమై అలై బలై నిర్వహించారు. కృష్ణానదిలో నీటి లభ్యత తక్కువని, అందుకే గోదావరి నీటిని ఉపయోగించుకుని రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల సాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. తాము వేసిన ఈ అడుగు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందంటూ ముఖ్యమంత్రులిద్దరూ సుద్దులు చెప్పారు! "నదీ జలాల వివాద పరిష్కారానికి ట్రిబ్యునళ్లకు వెళ్లడం, సుప్రీంకోర్టును ఆశ్రయించడం, కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లడం వల్ల ప్రయోజనం ఉండదు" అంటూ నాడు కేసీఆర్ జలకథలు చెప్పారు. అంతేకాదు, 'గోదావరి, కృష్ణా నదుల్లో కలిపి ఏటా దాదాపు 4 వేల టీఎంసీలు సముద్రం పాలవుతున్నాయి. ఈ నీళ్లతో రెండు రాష్ట్రాలను సస్యశ్యామలం చేయవచ్చు. వంశధార, నాగావళి, నదుల నీళ్లను కూడా బంగాళాఖాతం పాలు కాకుండా సమర్థంగా వినియోగిస్తే ఉత్తరాంధ్ర వాసుల నీటి కరువు కూడా తీరుతుంది' అంటూ కేసీఆర్? నమ్మబలికారు. నాడు ఆయన చెప్పిన ఆదర్శాలన్నీ ఏమయ్యాయి?! ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులకు రాజకీయ మనుగడ లేదు. ప్రజల్లో సెంటిమెంట్?ను రగిలించడమే లక్ష్యంగా వారు జల రాజకీయం చేస్తున్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలనే నల్లమలకు తీసుకెళ్తుంటే తెలంగాణకు జరిగే నష్టం ఏమిటో అర్థం కావడం లేదు. తెలంగాణలో గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్?లు కట్టారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి మొదట తెలంగాణలో, అనంతరం ఏపీలో ప్రవహిస్తూ అంతర్వేది మీదుగా సముద్రంలో కలుస్తుంది. ఏపీలో గోదావరిపై ధవళేశ్వరం మాత్రమే ప్రధాన ప్రాజెక్ట్?గా ఉంది. ప్రస్తుతం పోలవరం నిర్మాణంలో ఉన్నది. గోదావరి నీళ్లు తరలించడం ద్వారా పల్నాడు, రాయలసీమ, వెలిగొండ, ప్రకాశం ప్రాంతాల ప్రజల సాగునీటి కష్టాలు తీర్చాలని ఏపీ సీఎం చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి నుంచి 200 టీఎంసీలు నల్లమల ప్రాజెక్టుకు తరలించడం ద్వారా కృష్ణా నీటిపై ఒత్తిడి తగ్గుతుంది. ఆ నీటిని తెలంగాణకు వాడుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాన్ని న్యాయపోరాటాల కంటే సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడమే ఉత్తమమని తెలంగాణ, ఏపీలకు సుప్రీంకోర్టు సూచన చేయడం అభినందనీయం. రెండు రాష్ట్రాల సీఎంలు కూర్చుని మాట్లాడుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. నీటిని రాజకీయ అస్త్రంగా కాకుండా, అభివృద్ధి వనరుగా చూడాలి.

## నాడు దిశానిర్దేశనం... నేడు సమగ్రాభివృద్ధి



విజయవాడలో 1965లో జరిగిన భారతీయ జనసంఘ్ జాతీయ మహాసభ సాధారణ రాజకీయ సమావేశం కాదు. అది స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి దిశా నిర్దేశనంతో పాటు ఏ మార్గంలో అభివృద్ధి జరగాలి అన్న ప్రశ్నలకు సమాధానంగా నిలిచిన ఒక ఆలోచన. పాశ్చాత్య దేశాల మాదిరిగా యాంత్రిక అభివృద్ధిని గుడ్డిగా అనుసరించాలా లేదా మన సంస్కృతిని, సమాజాన్ని కాపాడుకుంటూ ఆధునికతను స్వీకరించాలా ఈ సందిగ్ధంలో జనసంఘ్ స్పష్టంగా చూపిన బాట-- భారతీయత ఆధారంగా భారతదేశ అభివృద్ధి ఉండాలి అని. జనవరి 23 నుంచి 26 వరకూ జరిగిన నాటి ఈ భారతీయ జనసంఘ్ 12వ వార్షిక మహాసభ ఒక మైలురాయి. ఇక్కడే, ఆధునిక హిందూ జాతీయవాద ఆలోచనాస్రష్ట పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ... పాశ్చాత్య భౌతికవాదం, మార్క్సిస్టు సిద్ధాంతాల దుష్ట ప్రభావాలను తిరస్కరిస్తూ, భారతీయ సనాతన జ్ఞాన సంప్రదాయంపై ఆధారితమైన ఏకాత్మ మానవత అనే సమగ్ర తత్వశాస్త్రాన్ని ప్రకటించారు. ఏకాత్మ మానవత అభివృద్ధిని ఆపేది కాదు. అభివృద్ధికి దిశ చూపించేది. అభివృద్ధి అంటే-- గ్రామం నుంచి రాజధాని వరకూ సమాన అవకాశాలు కల్పించడం; పేదరికం నిర్మూలనతో పాటు స్వాభిమానాన్ని నిర్మించడం; ఆర్థిక బలంతో పాటు సాంస్కృతిక ఆత్మవిశ్వాసం పెంపొందించడం. ఈ మహాసభకు 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో అదే విజయవాడలోనే ఈ నెల 23, 24 తేదీలలో జరగనున్న సదస్సులో ఎనిమిది కాలాంశాలు 'నేటి కాలానికి ఏకాత్మ మానవ దర్శనం ఆవశ్యకత', 'రాజకీయ, సాంస్కృతిక దృష్టికోణం, భారతీయత--ప్రపంచ వ్యాప్తంగా దాని ప్రభావం', 'ఆర్థిక పరిపుష్టి- వికేంద్రీకరణ, సమగ్ర ఆలోచనా విధానం ద్వారా విశ్వదర్శనం- భారతీయ రక్షణ', 'ఏకాత్మ మానవ దర్శనం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన', సమకాలీన అనువర్తనాలు-భవిష్యత్తు కార్యాచరణ లాంటి అనేక అంశాలను చర్చిస్తారు. 1965 మహాసభను ఒక సాధారణ సమావేశంగా చూడకూడదు; ఇది ఒక దార్శనిక పరివర్తన. ఈ మహాసభలో అధ్యక్షులుగా ఎన్నికైన దీనదయాళ్... జనసంఘ్ పార్టీ 'సూత్రాలు-- విధానాలు' ద్వారా ఏకాత్మ మానవతను ప్రధాన భావనగా స్థాపించారు. ఈ తత్వం భారతదేశాన్ని ఒక సజీవ సమష్టిగా భావిస్తూ, భౌతిక పురోగతిని ఆధ్యాత్మిక సంపూర్ణతతో ఏకీకృతం చేస్తుంది. ఈ సిద్ధాంతం బలవంతంగా భారతీయులపై రుద్దుతున్న పాశ్చాత్య భావజాలాల్ని, సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ, భారతీయ ధర్మ--సంస్కృతికి అనుగుణమైన విధానాలను దీనదయాళ్ జీ ప్రతిపాదించారు. ఇందులోని కీలకమైన సూత్రాలు... అంత్యోదయ- సమాజంలోని అంతిమ వ్యక్తి (చిట్టచివరి వ్యక్తి) ఉద్ధరణను ప్రధాన లక్ష్యంగా చేసుకోవడం. స్వదేశీ, స్వావలంబన-- విదేశీ ఆధారితను తగ్గించి, స్థానిక ఆవిష్కరణలు, వనరులను ఉపయోగించడం. వికేంద్రీకరణ-- కేంద్రీకృత శక్తి నుంచి గ్రామీణ, స్థానిక స్థాయిలకు అధికార వికేంద్రీకరణ. నైతిక ఆర్థికత-- లాభాపేక్షకు మించి, సామాజిక శ్రేయస్సును ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ. ఈ మహాసభ నేపథ్యంలో దీనదయాళ్ జీ సాంస్కృతిక స్వాభి మానాన్ని, సమగ్రాభివృద్ధి ప్రణాళిక లను బలపరచడం ద్వారా, జనసంఘ్‌ను ఒక రాజకీయ శక్తిగా ఎదిగేలా చేశారు. 1965లో జనసంఘ్ కలగన్న ఆలోచనలే 2014 నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో ప్రత్యక్ష రూపం దాల్చాయి. స్వదేశీ ఆర్థిక దృష్టి, ఆత్మనిర్భర్ భారత్, మౌలిక సదుపాయాల విప్లవం, జాతీయ భద్రతలో స్పష్టత, విదేశాంగ విధానంలో సమర్థత లాంటివి లోతుగా అమలు చేస్తూ, విశ్వశక్తిగా మన దేశం ఎదుగుతోంది. ఆత్మనిర్భర్ భారత్-- స్వదేశీ ఉత్పాదనను ప్రోత్సహిస్తూ, విదేశీ ఆధారితను తగ్గించడం. ఇది దీనదయాళ్ గారి స్వావలంబన సూత్రానికి సాక్ష్యం. ఉదాహరణకు మేకిన్ ఇండియా. అంత్యోదయ సాకారం-- పీఎం కిసాన్?, వీబీ జీరామ్?జీ చట్టాలు, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు అణగారిన వర్గాల జీవితాల్ని మారుస్తున్నాయి. సాంస్కృతిక పునరుత్థానం-- ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం, యోగా-- ఆయుర్వేద ప్రపంచీకరణ లాంటివి ఏకాత్మ మానవతా ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని ప్రతిబింబిస్తాయి. డిజిటల్ వికేంద్రీకరణ-- డిజిటల్ ఇండియా, యూపీఐ వంటివి ప్రజల ఆర్థిక స్వావలంబనను పెంచుతున్నాయి. పర్యావరణ సమతుల్యత-- ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, గ్రీన్ ఎనర్జీ వంటి కార్యక్రమాలు మానవ-- ప్రకృతి సమన్వయాన్ని బలపరుస్తాయి. జాతీయ భద్రత-- స్వదేశీ రక్షణ పరికరాలు (తేజస్ ఫైటర్, బ్రహ్మోస్ మిస్సైల్స్), 5 ట్రిలియన్ డాలర్? ఆర్థిక లక్ష్యాలు సమగ్ర అభివృద్ధి ఫలితాలు. 2023 జీ--20 సమ్మిట్?లో 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' అనే థీమ్, వసుధైక కుటుంబకం ఆధునిక వ్యాఖ్యానం. ఈ ఆలోచన భారతదేశాన్ని విశ్వగురుగా స్థాపిస్తుంది. అయితే, ఈ విజయాలు సవాళ్లు లేకుండా రాలేదు. ఆధునిక కాలంలో విభజనవాద శక్తులు, గ్లోబల్ అనిశ్చితులు లాంటివి ఎదురైనా తట్టుకుని ముందుకు వెళుతున్నాం. ఈ నెలలో ఆంధ్రప్రదేశ్?లో జరగనున్న సదస్సు 1965 మహాసభను పునఃస్మరణ చేస్తూ 'దీనదయాళ్ జీ దృక్పథం ఎలా అభివృద్ధిని సమగ్రంగా రూపొందించింది, ఆధునిక భారతదేశం దానిని ఎలా సాకారం చేస్తోంది' అనే అంశాలపై లోతైన చర్చలు జరపనుంది. ఈ సదస్సు కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడం కోసమే కాదు, భవిష్యత్తును రూపొందించుకోవడం కోసం కూడా. "మనం జీవితాన్ని సమగ్ర దృష్టితో చూడాలి" అని దీనదయాళ్ జీ అనేవారు. నేటి తరానికి ఏకాత్మ మానవతా దర్శనం చక్కటి మార్గదర్శకం చేస్తుందనడంలో సందేహం లేదు.

మీడియా టుడే
శుక్రవారం, మార్చి 20, 2026



# 'పెద్ది' సెట్స్‌లో తిలక్ వర్మ సందడి..

## మూవీ విశేషాలని వివరించిన రామ్ చరణ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'పెద్ది' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ క్రికెట్ ఆడే రెజ్లర్ పాత్రలో కనిపించనున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా సెట్స్‌లో టీమిండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సందడి చేయడం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతుండగా తిలక్ వర్మ అక్కడికి వెళ్లి రామ్ చరణ్‌ను కలిశారు. చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి కొంతసేపు సరదాగా గడిపిన తిలక్‌కు 'పెద్ది' టీమ్ ఘన స్వాగతం పలికింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. టీ20 వరల్డ్ కప్ గెలుపులో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. వరల్డ్ కప్ విజయానంతరం స్వరాష్ట్రానికి వచ్చిన తిలక్‌ను రామ్ చరణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా 'పెద్ది' సినిమాలో ఉపయోగిస్తున్న క్రికెట్ బ్యాట్‌ను తిలక్ వర్మకు చూపిస్తూ మూవీ విశేషాలను చెర్రీ వివరించారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా సెట్స్‌కు రియల్ క్రికెటర్ రావడంతో చిత్ర యూనిట్‌లో మరింత ఉత్సాహం నెలకొంది. ఇక 'పెద్ది' సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట్ సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా రత్నవేలు సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 30న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# హీరోయిన్లకు ప్రాధాన్యం ఉన్న సినిమాలకు హీరోలు భయపడుతున్నారు: తాప్సీ పన్ను

బాలీవుడ్‌లో తనదైన మాటలతో పాటు బలమైన పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న నటి తాప్సీ పన్ను తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినీ పరిశ్రమలో ఉన్న పురుషాధిక్యతపై ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ, కథానాయికలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న సినిమాల్లో నటించేందుకు చాలా మంది హీరోలు వెనకడుగు వేస్తున్నారని వెల్లడించారు. ముఖ్యంగా తాను ఒక సినిమాలో డబుల్ రోల్ చేస్తున్న సమయంలో జరిగిన ఒక అనుభవాన్ని ఆమె పంచుకున్నారు.వీశీజఅవం ఆ సినిమా కోసం మేకర్స్ ముందుగా ఒక ప్రముఖ స్టార్ హీరోను సంప్రదించారని తాప్సీ చెప్పారు. అయితే కథలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని తెలుసుకున్న ఆ హీరో, అభద్రతా భావంతో ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించాడని ఆమె తెలిపారు. ఆ హీరోతో తాను గతంలో కలిసి పనిచేసినప్పటికీ, కేవలం పాత్ర నిడివితో పాటు ప్రాధాన్యం కారణంగా ఆయన వెనక్కి తగ్గడం తనకు ఆశ్చర్యం కలిగించిందని తాప్సీ పేర్కొన్నారు. అంతే కాకుండా, ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చిన యువ హీరోలు కూడా హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల్లో నటించేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రేక్షకుల ప్రశంసలు హీరోయిన్ పాత్రకే ఎక్కువగా దక్కుతాయనే భావన వారిలో ఉండటంతో ఇలాంటి సినిమాలను చాలా మంది హీరోలు దూరంగా ఉంచుతున్నారని ఆమె అన్నారు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, బలమైన కథలతో కూడిన సినిమాల్లో నటిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన తాప్సీ పన్ను చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీస్తున్నాయి. చిత్ర పరిశ్రమలో సమానత్వం, మహిళా పాత్రలకు ప్రాధాన్యం వంటి అంశాలపై ఆమె మాట్లాడటంపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ మరోసారి నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

# ఉస్తాద్ భగత్‌సింగ్‌తో కల నెరవేరింది




'పవన్‌కల్యాణ్ నుంచి అభిమానులు కోరుకునే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉంటాయి. నేను రికార్డులను మనసులో పెట్టుకోలేదు. ఎందుకంటే కలెక్షన్స్ ఎప్పుడూ విడుదల తేదీపై ఆధారపడి ఉంటాయి. సంక్రాంతికి ఓరకంగా , సమ్మర్‌లో మరోరకంగా ఉంటాయి. అయితే ఒకటి మాత్రం కచ్చితంగా చెప్పగలను. ఈ సినిమా చూసిన తర్వాత 'ఇలాంటి సినిమా వచ్చి చాలా రోజులైంది' అని అందరూ అనుకుంటారు' అన్నారు దర్శకుడు హరీశ్‌శంకర్. ఆయన నిర్ధేశకత్వంలో పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం రిలీజ్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన దర్శకుడు హరీశ్‌శంకర్ పై విధంగా స్పందించారు. అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఎంజాయ్ చేసేలా అన్ని హంగులతో ఈ సినిమాను తీర్చిదిద్దామని ఆయన చెప్పారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్‌తో సినిమా చేయాలన్నది మా కల. అది ఉస్తాద్ భగత్‌సింగ్‌తో నెరవేరింది. ఈ సినిమా టికెట్ రేట్లు పెంచలేదు. మామూలు రేట్లకు ఎంత వసూళ్లు వస్తాయో చూద్దామని ఆ ప్రయత్నం చేయలేదు. పవన్‌కల్యాణ్ ఈ సినిమా కోసం ఒక్కోసారి 15 గంటలు కూడా కష్టపడ్డారు. గురువారం ఉదయం నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్‌షోలు ప్రారంభమవుతాయి' అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయికలు శ్రీలీల, రాశీఖన్నా పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో యూత్ హంగామా



కెన్ కరునాస్, అనిష్మ అనిల్‌కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రధారులుగా రూపొందిన తమిళ చిత్రం 'యూత్'. ఈ చిత్రాన్ని ఇదే పేరుతో ఈ2సీ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నది. కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ ఈచిత్రానికి దర్శకత్వం వహించగా, కరుపయ్య సి.రామ్, సులోచన కుమార్ నిర్మించారు. ఈ నెల 26న థియేట్రికల్ రిలీజ్ కానుంది. 'కమ్ విత్ యువర్ గ్యాంగ్, నోట్ -- నో ఏజ్ లిమిట్' అనే స్లోగన్‌తో ఈ సినిమా ప్రమోషనల్ క్యాంపెయిన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో ఈ సినిమా ఫ్రెషర్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శకులు వశిష్ట, వెంకటేష్ మహా, రవికిరణ్ కోలా, గోపీనాథ్‌రెడ్డి, వెంకటేష్ నిమ్మలపూడి, కశ్యప్ శ్రీనివాస్, సాయి మార్తాండ్, హీరో మౌళి తనూజ్ తదితరులు ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. చిత్రబృందమంతా ఈ సినిమా విజయంపై ఆశాభావం వెలిబుచ్చారు. ఈ చిత్రానికి కెమెరా: వికి, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: పారవతా ఎంటర్‌టైన్మెంట్స్.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103